III BSC PHYSICS

5th SEMESTER PAPER VII

SOLAR ENERGY AND APPLICATIONS

STUDY MATERIAL
(Telugu Medium)

DEPARTMENT OF PHYSICS

SRI Y.N.COLLEGE (A)
NARSAPUR

D.R.G.Government Degree College

Tadepalligudem, West Godavari District



V Semester

Domain Subject: PHYSICS

Skill Enhancement Course (Elective)

సౌర శక్తి మరియు అనువర్తనాలు

Study Material

(Telugu Medium)

K.V.Ganesh Kumar

Prepared by

K.V.Ganesh Kumar

Lecturer in Physics

E-Mail: ganesh.kurakula@gmail.com

B Sc	Semester V (Skill Enhancement Course -Elective)	Credits: 4
Course: 7B	Solar Energy and Applications	Hrs/Wk: 4

Learning Outcomes: After successful completion of the course, the student will be able to:

1. Understand Sun structure, forms of energy coming from the Sun and its measurement.
2. Acquire a critical knowledge on the working of thermal and photovoltaic collectors.
3. Demonstrate skills related to callus culture through hands on experience
4. Understand testing procedures and fault analysis of thermal collectors and PV modules.
5. Comprehend applications of thermal collectors and PV modules.

Syllabus: *(Total Hours: 90 including Teaching, Lab, Field Training, Unit tests etc.)*

UNIT I: BASIC CONCEPTS OF SOLAR ENERGY (10HRS)

Spectral distribution of solar radiation, Solar constant , zenith angle and Air-Mass, standard time, local apparent time, equation of time, direct, diffuse and total radiations. Pyrheliometer - working principle, direct radiation measurement, Pyrometer-working Principle, diffuse radiation measurement, Distinction between the two meters.

UNIT II: SOLAR THERMAL COLLECTORS (10hrs)

Solar Thermal Collectors-Introduction, Types of Thermal collectors, Flat plate collector – liquid heating type, Energy balance equation and efficiency, Evacuated tube collector, collector overall heat loss coefficient, Definitions of collector efficiency factor, collector heat-removal factor and collector flow factor, Testing of flat-plate collector, solar water heating system, natural and forced circulation types. Concentrating collectors, Solar cookers, Solar dryers, Solar desalinators.

UNIT III: FUNDAMENTALS OF SOLAR CELLS (10Hrs)

Semiconductor interface, Types, homo junction, hetero junction and Schottky barrier, advantages and drawbacks, Photovoltaic cell, equivalent circuit, output parameters, conversion efficiency, quantum efficiency, Measurement of I-V characteristics, series and shunt resistance, their effect on efficiency, Effect of light intensity, inclination and temperature on efficiency

UNIT IV: TYPES OF SOLARCELLS AND MODULES (10 hrs)

Types of solar cells, Crystalline silicon solar cells, I-V characteristics, poly-Si cells, Amorphous silicon cells, Thin film solar cells-CdTe/CdS and CuInGaSe2/CdS cell configurations, structures, advantages and limitations, Multi junction cells – Double and triple junction cells. Module fabrication steps, Modules in series and parallel, Bypass and blocking diodes

UNIT V: SOLAR PHOTOVOLTAIC SYSTEMS (10hrs)

Energy storage in PV systems, Energy storage modes, electrochemical storage, Batteries, Primary and secondary, Solid-state battery, Molten solvent battery, lead acid battery and dry batteries, Mechanical storage – Flywheel, Electrical storage – Super capacitor

MODEL QUESTION PAPER (Sem - End)

B.Sc DEGREE EXAMINATION
Semester – V (Skill Enhancement Course -Elective)
Paper-7B – Solar Energy And Applications

Time: 3 hrs **Maximum Marks : 75**

SECTION – A

Answer any FIVE Questions **5X5M = 25M**

Explain about the Spectral distribution of Solar radiation

1. Explain the terms : (a) direct (b) diffuse and (c) total
2. Give a short note on thermal collectors radiations
3. Write a short note on Solar desalinators
4. Explain about : (a) homo junction and (b) hetero junction Concepts in semiconductor interfaces.
5. Give a short note on various types of Solar cells
6. Explain about the advantages and limitations of Thin film solar cells.
7. Explain about energy storage modes in PV Systems
8. Explain about the semiconductor interfaces.

SECTION - B

Answer ALL the Questions **5X10= 50M**

9. (a) Explain the principle of Working and direct radiation measurement in Pyrheliometer

(OR)

(b) What is Pyrometer ? Explain the Working principle and direct radiation measurement involved in it.

10. (a) Explain about a Flat plate collector of liquid heating type and obtain Energy balance Equation and Efficiency

(OR)

(b) Explain the Solar Water heating system involving natural and forced circulation types

11. (a) What is a photovoltaic call ? Draw it's equivalent circuit and Explain about : (i) output parameters (ii) Conversion Efficiency and (iii) Quantum Efficiency

(OR)

(b) Explain the following Effects of (i) Series and shunt resistance (ii) light intensity (iii) inclination and (iv) temperature on the Efficiency of solar cells.

12. (a) Explain the configuration, structure, advantages and limitations of CdTe / Cds Thin film solar cell

(OR)

(b) Explain the concepts of (i) Solar module fabrication steps anD (ii) modules in series and Paralle

13. (a) Explain about Various primary storage Batteries

(OR)

(b) Explain about Various Secondary storage mechanisms
(i) Fly wheel and (ii) Supercapacitor

Unit-I

సౌర శక్తి -ప్రాథమిక అంశాలు

సౌర వికిరణం యొక్క వర్ణపట వితరణ

అధిక ఉష్ణోగ్రత వద్ద అయనీకరణ స్థితిలో ఉన్న వాయువులతో తయారై కేంద్రక సంలీనం ద్వారా సూర్యుడు శక్తిని ఉత్పత్తి చేస్తాడు. ఈ శక్తి సూర్యుని నుండి విద్యుదయస్కాంత వికిరణం రూపంలో వెలువడుతుంది. దీనినే సౌర వికిరణం అంటారు. సౌర వికిరణం యొక్క వర్ణపట వితరణ పటంలో చూపబడింది. ఇది వికిరణ తరంగదైర్ఘ్యానికి మరియు తీవ్రతకు మధ్య గీసిన ఒక గ్రాఫ్.



దీనిలో ముఖ్యంగా మూడు భాగాలుంటాయి.

S.No	ప్రాంతం	పరిమాణ శాతం	తరంగ దైర్ఘ్యం
1	అతినీలలోహిత ప్రాంతం	6.4 %	$< 0.38\ \mu m$
2	దృగ్గోచర ప్రాంతం	48 %	$0.38\ \mu m - 0.78\ \mu m$
3	పరారుణ ప్రాంతం	45.6 %	$> 0.78\ \mu m$

- సౌర వికిరణంలో అధిక శాతం దృగ్గోచర ప్రాంతంలో ఉంటుంది.
- సౌర వికిరణ తీవ్రత తరంగ దైర్ఘ్యంతో పాటూ క్రమేపీ పెరిగి $0.48\mu m$ తరంగదైర్ఘ్యం వద్ద గరిష్టమవుతుంది. అధిక తరంగదైర్ఘ్యాల వద్ద వికిరణ తీవ్రత మరల తగ్గి క్రమేపీ శూన్యం అవుతుంది.

K.V.Ganesh Kumar

➢ సౌర వికిరణంలో 99% వికిరణం యొక్క తరంగ దైర్ఘ్యం 4 μm లోపు ఉంటుంది.

➢ భూమిని చేరే సౌర వికిరణము 5779 K ఉష్ణోగ్రత కలిగిన ఒక కృష్ణ వస్తువుకు తుల్యము.

సూటి వికిరణం, విసరణ వికిరణం (లేదా) డిఫ్యూజ్ వికిరణము, గ్లోబల్ సౌర వికిరణం



✓ వాతావరణం గుండా ప్రయాణించి భూ ఉపరితలాన్ని చేరిన సౌర వికిరణాన్ని టెర్రెస్ట్రియల్ రేడియేషన్ అంటారు. ఈ వికిరణం యొక్క పరావర్తనం, పరిక్షేపణం మరియు శోషణం పటంలో చూపబడింది. దీనినే శక్తి ప్రవాహ చిత్రము అంటారు.

✓ సౌర వికిరణంలో కొంత భాగం భూ వాతావరణంచే పరావర్తనం చెంది భూ ఉపరితలాన్ని చేరకుండా స్పేస్ లోనికి వెలువడుతుంది.

✓ పరావర్తనం చెందకుండా భూ వాతావరణంలోనికి ప్రవేశించిన సౌర వికిరణంలో కొంత భాగం వాతావరణంలోని వాయు అణువులతో శోషణం చెందుతుంది.

✓ పరావర్తనం మరియు శోషణం చెందని వికిరణం వాతావరణలోని మేఘాలు మరియు దుమ్ము కణముల కారణంగా పరిక్షేపణం చెందుతుంది.

✓ పరావర్తనం, శోషణం మరియు పరిక్షేపణం చెందని వికిరణం నేరుగా భూ ఉపరితలంపై పతనం చెందుతుంది. ఈ వికిరణాన్నే సూటి వికిరణం అంటారు.

✓ సూటి వికిరణం కాకుండా పరిక్షేపణం చెందిన కాంతిలో కొంత భాగం కూడా ఉపరితలాన్ని చేరుతుంది. ఈ వికిరణాన్ని విసరణ వికిరణం లేదా డిఫ్యూజ్ రేడియేషన్ అంటారు.

✓ సూటి వికిరణం మరియు డిఫ్యూజ్ వికిరణముల మొత్తాన్ని గ్లోబల్ సౌర వికిరణం అంటారు.

జెనిత్ కోణము (θ_z)

సౌర వికిరణ దిశకు మరియు పరిశీలకుని గుండా పోయే క్షితిజ లంబ రేఖకు మధ్య గల కోణాన్ని జెనిత్ కోణం అంటారు. దీనిని θ_z తో సూచిస్తారు.

✓ భూ ఉపరితలంపై ఒక నిర్దిష్ట ప్రదేశానికి ఊర్ధ్వంగా నేరుగా పైన ఉన్న ఒక ఊహాత్మక బిందువును జెనిత్ అంటారు. సౌర వికిరణం జెనిత్ తో చేసే కోణాన్ని జెనిత్ కోణం అంటారు.

✓ జెనిత్ కోణం విలువ ఎలివేషన్ కోణానికి (α) పూరకంగా ఉంటుంది.

$$\theta_z = \frac{\pi}{2} - \alpha$$

✓ మిట్ట మధ్యాహ్న సమయం వద్ద జెనిత్ కోణం విలువ శూన్యము.



ఎయిర్ మాస్ గుణకము (m_a)

సౌర వికిరణం భూ వాతావరణం గుండా ప్రయాణించవలసిన దృశా పథం లేదా ఆప్టికల్ మార్గం యొక్క పొడవుని ఎయిర్ మాస్ గుణకము అంటారు. దీనిని m_a తో సూచిస్తారు. క్షితిజ లంబ దిశలో ఈ దృశా పథం యొక్క పొడవును ఏకాంకముగా పరిగణించి దానికి సాపేక్షంగా వేరే దిశలో ఎయిర్ మాస్ గుణకమును నిర్వచిస్తారు.

➢ సౌర వికిరణము వాతావరణం గుండా ప్రయాణించే దూరానికి ఇది ఒక కొలమానము. θ_z అనునది జెనిత్ కోణం అయితే ఎయిర్ మాస్ గుణకము విలువ

$$m_a = \frac{1}{\cos\theta_z}$$

➢ జెనిత్ కోణం $\theta_z = 0$ అయితే $m_a = 1$

➢ జెనిత్ కోణం $\theta_z = 60^0$ అయితే $m_a = 2$

➢ భూ వాతావరణానికి వెలుపల $m_a = 0$

పైరో హీలియో మీటర్-పనిచేయు సూత్రం-సూటి సౌర వికిరణమును కొలుచుట

✓ **సూటి సౌర వికిరణము లేదా ప్రత్యక్ష సౌర వికిరణమును కొలుచు పరికరాన్ని పైరోహీలియో మీటర్ అంటారు.**

పైరోహీలియో మీటర్ సూటి సౌర వికిరణమును ఒక కొలమానమైన సౌర స్థిరాంకమును కొలుచును.

సౌర స్థిరాంకం:

ప్రమాణ వైశాల్యం గల ఒక కృష్ణ తలాన్ని సూర్యునికి భూమికి మధ్య సగటు దూరంలో సౌర వికిరణమునకు అభిలంబంగా ఉంచినపుడు అది శోషించుకున్న సౌర శక్తిని సౌర స్థిరాంకము అంటారు.

దీనిని S తో సూచిస్తారు. సౌర స్థిరాంకము విలువ 1340 watt/m^2.

పనిచేయు సూత్రం:

"ఉష్ణయుగ్మం ఉపయోగించి ఉష్ణ శక్తిని విద్యుత్ శక్తిగా మార్చుట"

ఉష్ణయుగ్మంలో రెండు వేర్వేరు లోహాల సంయోగంతో ఏర్పడే రెండు జంక్షన్లు ఉంటాయి. ఈ రెండు జంక్షన్ల మధ్య ఉష్ణోగ్రత వ్యత్యాసం ఉన్నప్పుడు, విద్యుచ్ఛాలక బలం ఏర్పడి వలయంలో విద్యుత్ ప్రవహిస్తుంది. ఈ రెండు జంక్షన్లలో ఒక జంక్షన్ పై సూటి సౌర వికిరణమం పతనం చెందినపుడు ఉష్ణోగ్రత వ్యత్యాసం ఏర్పడి వలయంలో విద్యుత్ ప్రవహిస్తుంది. ఈ విద్యుత్ ప్రవహం విలువ సౌర వికిరణ తీవ్రతకు అనులోమానుపాతంలో ఉంటుంది కావున సూటి సౌర వికిరణమును కనుగొనవచ్చు.

నిర్మాణము:

పైరోహీలియో మీటర్ లో ముఖ్యంగా ఈ క్రింది భాగాలుంటాయి.

- రెండు సర్వసమాన కృష్ణ తలాలు: రెండు సర్వసమాన కృష్ణ తలాలలో ఒక తలంపై సూటి సౌర వికిరణం పతనం చెందుతుంది. మరొక తలం గుండా విద్యుత్ ప్రవహింపచేస్తారు.
- థెర్మోపైల్: ఉష్ణ శక్తిని విద్యుత్ శక్తిగా మార్చడానికి అనేక ఉష్ణయుగ్మాలను శ్రేణిలో సంధానం చేసి ఒక థెర్మోపైల్ ఏర్పరుస్తారు.
- గాల్వనోమీటర్: రెండు కృష్ణ తలాల మధ్య ఉన్న ఉష్ణోగ్రత భేదం కారణంగా ఏర్పడే విద్యుత్ ప్రవాహాన్ని కొలవడానికి ఒక గాల్వనోమీటర్ ను ఉపయోగిస్తారు.



Angstrom's Pyrheliometer

పనిచేయు విధానం:

- పైరో హీలియో మీటర్ పై సౌర వికిరణం పతనమైనపుడు, రెండు సర్వసమాన కృష్ణ తలాలలో ఒక తలంపై సూటి సౌర వికిరణం పతనమవుతుంది.
- సౌర వికిరణాన్ని గ్రహించిన ఆ తలం వేడెక్కడం వలన రెండు తలాల మధ్య ఉష్ణోగ్రత భేదం ఏర్పడుతుంది.
- ఈ ఉష్ణోగ్రత భేదం కారణంగా వలయంలో విద్యుత్ ప్రవాహం ఏర్పడి గాల్వనోమీటర్ లో అపవర్తనం ఏర్పడుతుంది.
- ఇప్పుడు సౌర వికిరణం పతనం చెందని రెండవ తలాన్ని విద్యుత్ ప్రవాహం పంపి వేడి చేస్తారు.
- రెండు తలాల ఉష్ణోగ్రతలు సమానమైనపుడు, గాల్వనోమీటర్ శూన్య అపవర్తనం చూపిస్తుంది.

K.V.Ganesh Kumar

- ➢ రెండు తలాల ఉష్ణోగ్రతలు సమానం కావున, మొదటి తలం శోషించుకున్న సౌర శక్తి విలువను రెండవ తలానికి అందించిన విద్యుత్ శక్తికి సమానం చెయ్యడం ద్వారా సౌర స్థిరాంకాన్ని కనుగొనవచ్చు.

పైరనోమీటర్ -పనిచేయు సూత్రం- గ్లోబల్ సౌర వికిరణమును కొలుచుట

- ✓ గ్లోబల్ సౌర వికిరణమును కొలిచే పరికరాన్ని పైరనోమీటర్ అంటారు. పైరనోమీటర్ సూటి వికిరణము మరియు డిఫ్యూజ్ సౌర వికిరణము రెండింటినీ కొలుస్తుంది.

పనిచేయు సూత్రం:

"ఉష్ణయుగ్మం ఉపయోగించి ఉష్ణ శక్తిని విద్యుత్ శక్తిగా మార్చుట"

ఉష్ణయుగ్మంలో రెండు వేర్వేరు లోహాల సంయోగంతో ఏర్పడే రెండు జంక్షన్లు ఉంటాయి. ఈ రెండు జంక్షన్ల మధ్య ఉష్ణోగ్రత వ్యత్యాసం ఉన్నప్పుడు, విద్యుచ్చాలక బలం ఏర్పడి వలయంలో విద్యుత్ ప్రవహిస్తుంది. ఈ రెండు జంక్షన్లలో ఒక జంక్షన్ పై సూటి సౌర వికిరణమం పతనం చెందినపుడు ఉష్ణోగ్రత వ్యత్యాసం ఏర్పడి వలయంలో విద్యుత్ ప్రవహిస్తుంది. ఈ విద్యుత్ ప్రవాహం విలువ సౌర వికిరణ తీవ్రతకు అనులోమానుపాతంలో ఉంటుంది కావున సూటి సౌర వికిరణమును కనుగొనవచ్చు.

నిర్మాణము:

పైరానోమీటర్ లో ముఖ్యంగా ఈ క్రింది మూడు భాగాలుంటాయి.

- ➢ **కృష్ణ తలం**: ఇది విసరణ వికిరణం మరియు సూటి వికిరణమను గ్రహిస్తుంది.
- ➢ **గ్లాస్ డోమ్**: ఇది కృష్ణ తలం గ్రహించిన వికిరణాన్ని బంధించడానికి ఉపయోగపడుతుంది.
- ➢ **థెర్మోపైల్**: అనేక థెర్మో కపుల్స్ ను శ్రేణిలో అనుసంధానం చేసి ఉష్ణ శక్తిని విద్యుత్ శక్తిగా మారుస్తారు.



Pyranometer

పనిచేయు విధానం:

- ✓ పైరానోమీటర్ పై సౌర వికిరణం పతనపైనపుడు, కృష్ణ తలం సూటి వికిరణం మరియు విసరణ వికిరణాన్ని గ్రహిస్తుంది.
- ✓ సౌర వికిరణాన్ని గ్రహించిన ఆ తలం వేడెక్కడం వలన దాని ఉష్ణోగ్రతలో మార్పు వస్తుంది.
- ✓ కృష్ణ తలం యొక్క ఉష్ణోగ్రతలో మార్పును థెర్మోపైల్ గుర్తించి విద్యుచ్చాలక బలాన్ని కలుగజేస్తుంది.

✓ ఈ విద్యుచ్ఛాలక బలం విలువ పతన వికిరణ తీవ్రతకు అనులోమానుపాతంలో ఉంటుంది కావున సౌర వికిరణ తీవ్రతను కొలవవచ్చును.

పైరోహీలియోమీటర్ మరియు పైరనోమీటర్ మధ్య తారతమ్యాలు

పైరోహీలియోమీటర్	పైరనోమీటర్
పైరోహీలియోమీటర్ సూటి వికిరణాన్ని మాత్రమే కొలుస్తుంది.	పైరనోమీటర్ సూటి వికిరణము మరియు విసరణ వికిరణముల మొత్తమును కొలుస్తుంది.
పైరోహీలియోమీటర్ సూటి వికిరణాన్ని మాత్రమే కొలుస్తుంది కావున కొసైన్ సవరణ అవసరము.	పైరోమీటర్ సూటి వికిరణము మరియు విసరణ వికిరణములు రెండిటినీ కొలుస్తుంది కావున కొసైన్ సవరణ అవసరం లేదు.
పైరోమీటర్ ఎల్లప్పుడూ సూర్యుని వైపుకు తిరిగి ఉండాలి.	పైరనోమీటర్ సూర్యుని వైపుకు తిరిగి ఉండనవసరం లేదు.
కొసైన్ సవరణ ఉన్నందున పైరోహీలియోమీటర్ ల నిర్వహణ సంక్లిష్టం	కొసైన్ సవరణ లేనందున పైరనోమీటర్ ల నిర్వహణ సులభం
పైరోహీలియోమీటర్ లు ఖరీదైనవి.	పైరనోమీటర్ లు ఖరీదైనవి కావు.

K.V.Ganesh Kumar

Unit-II

సౌర ఉష్ణ గ్రాహకాలు (సోలార్ థెర్మల్ కలెక్టర్స్)

సౌర ఉష్ణ గ్రాహకాలు- ప్రాథమిక అంశాలు

సౌర శక్తిని ఉష్ణ శక్తిగా మార్చి దానిని ఒక ద్రవానికి లేదా వాయువుకు బదిలీ చేసే పరికరాన్ని సౌర ఉష్ణ గ్రాహకము లేదా సోలార్ థెర్మల్ కలెక్టర్ అంటారు.

మౌలిక సూత్రము:

- ✓ సౌర ఉష్ణ గ్రాహకము యొక్క మౌలిక సూత్రము "గ్రీన్ హౌస్ ఎఫెక్ట్"

సౌర వికిరణం భూ ఉపరితలంపై పతనమైనపుడు, అల్ప తరంగ దైర్ఘ్యం గల దృగ్గోచర కాంతిని భూ ఉపరితలం శోషించుకొని సౌర శక్తిని ఉష్ణ శక్తిగా మారుస్తుంది. వేడెక్కిన భూ ఉపరితలం అధిక తరంగ దైర్ఘ్యం గల పరారుణ కాంతిని వెలువరిస్తుంది. కాని వాతావరణంలోని CO_2 ఈ పరారుణ కాంతిని శోషించుకోవడం వలన కొంత ఉష్ణ శక్తి బంధించబడుతుంది. ఈ కారణంగా భూ ఉపరితలం యొక్క సగటు ఉష్ణోగ్రత పెరుగుతుంది. దీనినే గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ అంటారు.

సౌర ఉష్ణ గ్రాహకము ఈ మౌలిక సూత్రం ఆధారంగానే పనిచేస్తుంది. ఏ సౌర ఉష్ణ గ్రాహకములోనైనా గాజు వంటి ఒక పారదర్శక కవర్ ఉంటుంది. ఇది వాతావరణంలోని CO_2 వలె అల్ప తరంగ దైర్ఘ్యం గల దృగ్గోచర కాంతిని ప్రసరింపచేసి అధిక తరంగ దైర్ఘ్యం గల పరారుణ కాంతిని బంధిస్తుంది.

సోలార్ థెర్మల్ కలెక్టర్ లలో రకాలు:

సోలార్ థెర్మల్ కలెక్టర్ లను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

- ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్స్ లేదా నాన్ కాన్సన్ట్రేటింగ్ ప్లేట్ కలెక్టర్స్
- కాన్సన్ట్రేటింగ్ ప్లేట్ కలెక్టర్స్



ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్స్

- ➤ ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్స్ లో రాగి, అల్యూమినియమ్ లేదా ఉక్కుతో చేసిన ఒక ఫ్లాట్ మెటల్ షీట్ సౌర శక్తిని గ్రహిస్తుంది.
- ➤ ఈ కలెక్టర్స్ లో గ్రాహకం వైశాల్యం అపెర్చర్ వైశాల్యానికి సమానం.
- ➤ కావున ఈ గ్రాహకాలు సౌరశక్తిని కేంద్రీకరించవు.
- ➤ ఈ గ్రాహకాల యొక్క కేంద్రీకరణ నిష్పత్తి విలువ ఒకటి.

K.V.Ganesh Kumar

ప్రయోజనాలు:

- ✓ సూటి వికిరణము మరియు డిఫ్యూజ్ వికిరణములు రెండింటినీ కొలవవచ్చు.
- ✓ వీటి నిర్వహణ సులభం.
- ✓ కేంద్రీకరణ గ్రాహకాలతో పోలిస్తే ఇవి యాంత్రికంగా సరళంగా ఉంటాయి.

ప్రతికూలతలు:

- అధిక ఉష్ణోగ్రతలను పొందడం సాధ్యం కాదు.
- గ్రాహకం యొక్క అధిక వైశాల్యం కారణంగా ఉష్ణ నష్టం అధికంగా ఉంటుంది.

అనువర్తనాలు:

- ➢ సోలార్ వాటర్ హీటర్
- ➢ సొలార్ హీటింగ్ మరియు కూలింగ్
- ➢ స్వల్ప ఉష్ణోగ్రత విద్యుత్ ఉత్పత్తి

కేంద్రీకరణ సౌర గ్రాహకాలు:

- ➢ కేంద్రీకరణ సౌర గ్రాహకాలు సౌర వికిరణాన్ని ఒక చిన్న ప్రాంతంపై కేంద్రీకరించి సౌర శక్తిని ఉష్ణ శక్తిగా మారుస్తాయి.
- ➢ కేంద్రీకరణ సౌర గ్రాహకాలలో గ్రాహకం వైశాల్యం అపెర్చర్ వైశాల్యం కంటే చాలా తక్కువగా ఉంటుంది.
- ➢ కావున ఇవి సౌర వికిరణాన్ని కేంద్రీకరిస్తాయి.
- ➢ ఈ గ్రాహకాలలో పతన వికిరణ తీవ్రత అధికంగా ఉంటుంది.వీటి కేంద్రీకరణ నిష్పత్తి విలువ 1.52 నుండి 10000 వరకు ఉంటుంది.
- ➢ కేంద్రీకరణ ఉష్ణ గ్రాహకాలు సూటి వికిరణాన్ని మాత్రమే గ్రహిస్తాయి కావున గరిష్ట సౌర శక్తిని గ్రహించడానికి సన్ ట్రాకింగ్ అవసరము.

అనుకూలతలు:

- ✓ అధిక కేంద్రీకరణ సామర్థ్యం
- ✓ గ్రాహక వైశాల్యం తక్కువగా ఉండటం వల్ల ఉష్ణ నష్టం స్వల్పంగా ఉంటుంది.
- ✓ అధిక ఉష్ణోగ్రతలను పొందవచ్చును.

ప్రతికూలతలు:

- ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్స్ తో పోలిస్తే యాంత్రికంగా సరళంగా ఉంటాయి.
- అధిక నిర్మాణ వ్యయం
- నిర్వహణ అధికము

అనువర్తనాలు:

- ➢ పెద్ద ఎత్తున నీటి డీసాలినేషన్ కు ఉపయోగిస్తారు.
- ➢ కుకింగ్

K.V.Ganesh Kumar

ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్-శక్తి తుల్య తుల్యత సమీకరణం మరియు దక్షత

సౌర శక్తిని ఉష్ణ శక్తిగా మార్చి దానిని ఒక ద్రవానికి లేదా వాయువుకు బదిలీ చేసే పరికరాన్ని ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్ అంటారు.

మౌలిక సూత్రము:

- ✓ ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్ యొక్క మౌలిక సూత్రము "గ్రీన్ హౌస్ ఎఫెక్ట్"

సౌర వికిరణం భూ ఉపరితలంపై పతనమైనపుడు, అల్ప తరంగ దైర్ఘ్యం గల దృగ్గోచర కాంతిని భూ ఉపరితలం శోషించుకొని సౌర శక్తిని ఉష్ణ శక్తిగా మారుస్తుంది. వేడెక్కిన భూ ఉపరితలం అధిక తరంగ దైర్ఘ్యం గల పరారుణ కాంతిని వెలువరిస్తుంది. కాని వాతావరణంలోని CO_2 ఈ పరారుణ కాంతిని శోషించుకోవడం వలన కొంత ఉష్ణ శక్తి బంధించబడుతుంది. ఈ కారణంగా భూ ఉపరితలం యొక్క సగటు ఉష్ణోగ్రత పెరుగుతుంది. దీనినే గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ అంటారు.

ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్ ఈ మౌలిక సూత్రం ఆధారంగానే పనిచేస్తుంది. ఏ ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్ లోనైనా గాజు వంటి ఒక పారదర్శక కవర్ ఉంటుంది. ఇది వాతావరణంలోని CO_2 వలె అల్ప తరంగ దైర్ఘ్యం గల దృగ్గోచర కాంతిని ప్రసరింపచేసి అధిక తరంగ దైర్ఘ్యం గల పరారుణ కాంతిని బంధిస్తుంది.



ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్ పటంలో చూపబడింది. దీనిలో ముఖ్యంగా నాలుగు భాగాలుంటాయి.

గ్రాహక పలక:

అధిక ఉష్ణ వాహకత్వం కలిగి రాగి, ఉక్కు లేదా అల్యూమినియం తో తయారు చేసిన ఒక నల్లని లోహపు పలక గ్రాహక ప్లేట్ గా పనిచేస్తుంది. ఈ గ్రాహక ప్లేట్ యొక్క మందము 0.5 mm నుండి 1 mm గా ఉంటుంది. ఇటీవల అల్ప ఉష్ణోగ్రత అనువర్తనాలకు ప్లాస్టిక్ లను కూడా ఉపయోగిస్తున్నారు.

పారదర్శక కవర్:

సౌర వికిరణాన్ని గ్రహించడానికి గ్లాస్,టెఫ్లాన్, మార్లెక్స్ వంటి ఒక పారదర్శక పదార్థంతో తయారుచేసిన కవర్ ఉంటుంది. ఈ కవర్ యొక్క మందం 5 mm గా ఉంటుంది. ఇది అల్ప తరంగ దైర్ఘ్యం గల దృగ్గోచర కాంతికి పారదర్శకంగానూ, అధిక తరంగదైర్ఘ్యం గల పరారుణ కాంతికి అపారదర్శకంగా ఉంటుంది. ఈ కారణంగా గ్రాహక పలక వేడెక్కుతుంది. దీనినే గ్రీన్ హౌస్ ఫలితం అంటారు. ఉష్ణ సంవహన నష్టాలను తగ్గించడానికి గ్రాహక ప్లేట్ మరియు పారదర్శక కవర్ మధ్య గాలి పొర ఉంటుంది.

ట్యూబ్స్ లేదా చానల్స్:

1 mm నుండి 1.5 mm వ్యాసం కలిగి లోహాలతో తయారుచేసిన ట్యూబ్స్ లేదా చానల్స్ గ్రాహక ప్లేట్ దిగువన టంకం చేయబడతాయి. వేడి చేయవలసిన ద్రవాన్ని ఈ ట్యూబ్స్ గుండా పంపిస్తారు. ఇవి ఉష్ణశక్తిని గ్రాహక ప్లేట్ నుండి ద్రవానికి బదిలీ చేస్తాయి.

ఇన్సులేషన్

2.5 cm నుండి 8 cm మందం గల ఫైబర్ గ్లాస్ ఇన్సులెషన్ ఉష్ణ నష్టాన్ని తగ్గిస్తుంది.

శక్తి తుల్యత సమీకరణం మరియు దక్షత

ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్ సౌర శక్తిని ఉష్ణ శక్తిగా మార్చి దానిని ఒక ద్రవానికి బదిలీ చేస్తుంది. ఉష్ణ నష్టాన్ని మినహాయించి ద్రవానికి బదిలీ అయిన ఉష్ణాన్ని ఉపయోగకరమైన ఉష్ణంగా నిర్వచిస్తారు. ఉష్ణ నష్టాల కారణంగా గ్రహించిన ఉష్ణం మొత్తాన్ని ద్రవానికి బదిలీ చేయడం సాధ్యం కాదు.

ఉష్ణ నష్టాలు మూడు రకాలు.

వహన నష్టాలు: గ్రాహక ప్లేట్ యొక్క వెనుక మరియు ప్రక్కల ఇన్సులేషన్ ఏర్పాటుచేయడం ద్వారా ఈ నష్టాన్ని తగ్గించవచ్చు.

సంవహన నష్టాలు: గ్రాహక ప్లేట్ మరియు పారదర్శక కవర్ మధ్య గాలి అంతరాన్ని ఉంచడం ద్వారా ఈ శక్తి నష్టాన్ని తగ్గించవచ్చు.

వికిరణ నష్టాలు: అధిక తరంగదైర్ఘ్యం గల పరారుణ కాంతికి పూర్తి అపారదర్శకంగా ఉండి దానిని బంధించగల కవర్ ను ఎంచుకోవడం ద్వారా ఈ నష్టాన్ని తగ్గిమ్చవచ్చు.

కావున సోలార్ కలెక్టర్ యొక్క ఉపయోగకరమైన ఉష్ణశక్తి విలువ అది గ్రహించిన ఉష్ణశక్తి మరియు ఉష్ణ నష్టాల భేధానికి సమానం.

ఉపయోగకరమైన ఉష్ణ శక్తి

$$\boldsymbol{Q_U = A_P S - Q_L}$$

Q_U = ఉపయోగకరమైన ఉష్ణశక్తి

A_P = గ్రాహక ప్లేట్ యొక్క వైశాల్యం

S =ప్లేట్ గ్రహించిన సౌర శక్తి

Q_L =వహనం, సంవహనం మరియు వికిరణం కారణంగా ఉష్ణ నష్టం

దీనినే శక్తి తుల్యత సమీకరణం అంటారు. ఇది ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్ యొక్క పనితీరును వివరిస్తుంది.

I_T అనునది పతన సౌర వికిరణ తీవ్రత అయితే, కలెక్టర్ యొక్క దక్షతను ఈ క్రింది విధంగా నిర్వచిస్తారు.

$$\boldsymbol{\eta_i = \frac{Q_U}{A_P I_T}}$$

కలెక్టర్ యొక్క మొత్తం ఉష్ణ నష్టం గుణకము:

U_T అనునది మొత్తం ఉష్ణ నష్టం గుణకము అయితే

$$\boldsymbol{Q_L = U_T A_P (T_P - T_a)}$$

T_P =గ్రాహక ప్లేట్ యొక్క సగటు ఉష్ణోగ్రత

T_a = పరిసర గాలి యొక్క ఉష్ణోగ్రత

K.V.Ganesh Kumar

$$A_P$$ = గ్రాహక ప్లేట్ యొక్క వైశాల్యం

కలెక్టర్ ఉష్ణ శక్తిని ఎగువ భాగం, దిగువ భాగం మరియు ప్రక్కల నుండి కోల్పోతుంది కావున

$$\boldsymbol{Q_L = Q_t + Q_b + Q_s}$$

Q_t =ఎగువ భాగం నుండి ఉష్ణ నష్టం రేటు

Q_b =దిగువ భాగం నుండి ఉష్ణ నష్టం రేటు

Q_s =ప్రక్కల నుండి ఉష్ణ నష్టం రేటు

$\boldsymbol{U_t, U_b, U_s}$అనునవి ఎగువ భాగం నుండి, దిగువ భాగం నుండి మరియు ప్రక్కల నుండి ఉష్ణ నష్టం గుణకాలను సూచిస్తే

$$\boldsymbol{Q_L = U_tA_P(T_P - T_a) + U_bA_P(T_P - T_a) + U_sA_P(T_P - T_a)}$$

కలెక్టర్ యొక్క మొత్తం ఉష్ణ నష్టం గుణకము

$$\boldsymbol{U_T = U_t + U_b + U_s}$$

దీని విలువ $2\frac{w}{m^2}K$ నుండి $10\ \frac{w}{m^2}$ వరకు ఉంటుంది.

కలెక్టర్ హీట్ రిమూవల్ గుణకము

We know that

$$\boldsymbol{Q_U = A_PS - Q_L}$$

ప్రసార మరియు శోషణ గుణకముల లబ్ధము $\boldsymbol{\tau.\alpha}$ ను పరిగణనలోనికి తీసుకొనగా,

$$\boldsymbol{S = I_T(\tau.\alpha)_e}$$

సౌర గ్రాహకం అందించే ఉపయోగకరమైన ఉష్ణ శక్తి

$$\boldsymbol{Q_U = A_P[I_T(\tau.\alpha)_e - U_T(T_P - T_a)]}$$

$\boldsymbol{F_R}$ అనునది హీట్ రిమూవల్ గుణకం అయితే

$$\boldsymbol{Q_U = A_P[I_TF_R(\tau.\alpha)_e - F_RU_T(T_P - T_a)]}$$

దీనినే Hottel-Whillier-Bliss సమీకరణం అంటారు.

శోషణం చెందిన సౌర వికిరణం ద్రవాన్ని చేరే లోపు అది ఎదుర్కొనే ఉష్ణ నిరోధకతకు హీట్ రిమూవల్ గుణకం $\boldsymbol{F_R}$ ఒక కొలమానము. దీని విలువ 0 నుండి 1 వరకు ఉంటుంది.

కలెక్టర్ యొక్క వాస్తవ హీట్ గెయిన్ కు గ్రాహకం ఉష్ణోగ్రత ప్రతీ బిందువు వద్ద సజాతీయంగా ఉన్నపుడు హీట్ గెయిన్ కు మధ్య ఉన్న నిష్పత్తిని హీట్ రిమూవల్ గుణకం $\boldsymbol{F_R}$ అంటారు.

K.V.Ganesh Kumar

సోలార్ కుక్కర్లు

శక్తి వినియాగంలో ఎక్కువ శాతం కుకింగ్ కు ఉపయోగిస్తాము కావున కుకింగ్ కు సౌర శక్తిని ఉపయోగించి శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడం కీలకం.

మూడు ముఖ్యమైన సోలార్ కుక్కర్లు క్రింద ఇవ్వబడ్డాయి.

1. బాక్స్-రకం సోలార్ కుక్కర్
2. డిష్ సోలార్ కుక్కర్
3. కమ్యూనిటీ సోలార్ కుక్కర్

బాక్స్-రకం సోలార్ కుక్కర్:

ఇది క్రింది భాగాలను కలిగి ఉంటుంది.

- ఫైబర్ గ్లాస్ తో తయారు చేయబడిన ఔటర్ బాక్స్
- నల్లని అల్యూమినియం ట్రే
- డబుల్ గాజు మూత
- పరావర్తకం
- ఇన్సులేషన్
- కుకింగ్ పాట్స్

సౌర కుక్కర్ ను సూర్యరశ్మిలో ఉంచినప్పుడు, కుక్కర్ లోని పరావర్తకం సౌర వికిరణాన్ని కుకింగ్ పాట్స్ లోని ఆహార పదార్థాలపై కేంద్రీకరిస్తుంది. ఈ రకం కుక్కర్ లలో 100^0C కంటే తక్కువ ఉష్ణోగ్రతను మాత్రమే పొందగలము.

డిష్ సోలార్ కుక్కర్:

- ఈ కుక్కర్‌లో, పరావలయ ఆకారంలో ఉండే ఒక పరావర్తకాన్ని ఉపయోగించి సౌర వికిరణాన్ని ఆహార పదార్థాలపై కేంద్రీకరిస్తారు.
- ఈ కుక్కర్ ను ఉపయోగించి 400^0 C వరకు ఉష్ణోగ్రతలను పొందవచ్చును.
- ఈ కుక్కర్ 15 మంది కుకింగ్ అవసరాలను తీర్చగలదు.
- ఈ వ్యవస్థ కేంద్రీకరణ సోలార్ కలెక్టర్లను ఉపయోగిస్తుంది కాబట్టి, సన్ ట్రాకింగ్ అవసరం.

కమ్యూనిటీ సోలార్ కుక్కర్:

- ఈ కుక్కర్‌లో, అధిక ఉష్ణోగ్రతలను పొందేందుకు సౌర వికిరణాన్ని కేంద్రీకరించడానికి పెద్ద పారాబొలిక్ రిఫ్లెక్టర్‌ని ఉపయోగిస్తారు.
- దీనిలో ద్వితీయ పరావర్తకాన్ని కూడా ఉపయోగిస్తారు..
- అందువల్ల, ఈ కుక్కర్‌ని ఉపయోగించి 400^0 C కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు చేరుకోవచ్చు.
- ఈ కుక్కర్ 50 మంది వ్యక్తుల కుకింగ్ అవసరాలను తీర్చగలదు.

K.V.Ganesh Kumar

సోలార్ డ్రయింగ్

- ఆహార పదార్థాలను ఎండబెట్టడానికి సౌరశక్తిని ఉపయోగించే ప్రక్రియను సోలార్ డ్రైయింగ్ అంటారు.
- ఈ ప్రక్రియలో, సౌర వికిరణం కారణంగా వేడి చేయబడిన పరిసర గాలి ఉష్ణసంవాహన ప్రక్రియ ద్వారా డ్రైయింగ్ చాంబర్ లోనికి ప్రవేశిస్తుంది.
- ఈ వేడి గాలి ఆహార పదార్థాల నుండి తేమను తొలగించి చల్లబడి కుకింగ్ చాంబర్ దిగువకు చేరుకుంటుంది.
- ఈ డ్రయింగ్ ప్రక్రియను పెద్ద ఎత్తున చేయడానికి, బ్లోవర్ ద్వారా అధిక మొత్తంలో గాలిని ప్రసరణ చేయించి డ్రయింగ్ చేయవచ్చు.
- డ్రైయింగ్ కు ప్రత్యక్ష సూర్యకాంతి సరిపోనప్పుడు, అనేక సోలార్ ఎయిర్ హీటర్లను ఉపయోగించి నియంత్రిత ఉష్ణోగ్రత వద్ద డ్రైయింగ్ చేస్తారు. దీనిని బట్టీ ఎండబెట్టడం లేదా క్లిన్ డ్రయింగ్ అంటారు. ఇది ఆహార ధాన్యాలు, టీ మరియు పొగాకు వంటి ఉత్పత్తులకు ఉపయోగించబడుతుంది.

ప్రతికూలతలు:

- గ్రిట్ మరియు ధూళి కారణంగా ఎండిన ఉత్పత్తి నాణ్యత తక్కువగా ఉంటుంది.
- సూక్ష్మజీవులు మరియు కీటకాల కారణంగా ఉత్పత్తి అపరిశుభ్రంగా ఉంటుంది.

సౌర స్వేదనం లేదా సౌర డీశాలినేటర్లు

సౌర శక్తిని ఉపయోగించడం ద్వారా లవణ నీటిని స్వచ్ఛమైన నీరుగా మార్చే ప్రక్రియను సౌర స్వేదనం అని పిలుస్తారు మరియు ఆ పరికరాన్ని సోలార్ స్టిల్ అని పిలుస్తారు. ఇది బేసిన్ లైనర్ అని పిలువబడే నల్లటి ఉపరితలం కలిగి ఉన్న షాలో బేసిన్‌ను కలిగి ఉంటుంది. ఒక ఫిల్లర్ సెలైన్ నీటిని బేసిన్‌కు సరఫరా చేస్తుంది. బేసిన్ పైభాగం పారదర్శక కవర్‌తో కప్పబడి ఉంటుంది. ఈ పరికరాన్ని సూర్యరశ్మి లో ఉంచినప్పుడు, సౌర వికిరణం బేసిన్‌లోకి ప్రవేశించి, బేసిన్ లైనర్‌ను వేడి చేస్తుంది. ఫలితంగా, సెలైన్ వాటర్ వేడెక్కి ఆవిరిగా మారి మరల ద్రవీభవిస్తుంది. ద్రవీభవించిన ఈ స్వచ్ఛమైన నీటిని సోలార్ స్టిల్ యొక్క బయటి ఫ్రేమ్‌లో ఏర్పాటు చేయబడిన తొట్టెలలో సేకరిస్తారు. ఈ స్వేదనజలం తర్వాత నిల్వ ట్యాంక్‌లోకి బదిలీ చేయబడుతుంది.

ప్రయోజనాలు:

- తక్కువ శక్తి వినియోగం
- తక్కువ నిర్వహణ ఖర్చు

K.V.Ganesh Kumar

Unit-III

సౌర ఘటములు-ప్రాథమిక అంశములు

- సౌర శక్తిని విద్యుత్ శక్తిగా మార్చే పరికరాన్ని సౌర ఘటము అంటారు.

ప్రాథమిక నియమము:

"ఫోటో వోల్టాయిక్ ఫలితం"

సౌర ఘటం అనునది p-రకం మరియు n-రకం అర్థ వాహకాల సంయోగం. ఈ రెండు అర్థ వాహకాల సరిహద్దు వద్ద ఉండే నిషిద్ధ ప్రాంతం కారణంగా పొటెన్షియల్ అవరోధం లేదా పొటెన్షియల్ అంతరం ఏర్పడుతుంది. సౌర ఘటముపై సూర్య కాంతి పతనపైనపుడు, ఎలక్ట్రాన్-హోల్ జంటలు ఏర్పడతాయి. జంక్షన్ వద్ద ఉన్న పొటెన్షియల్ అంతరం కారణంగా ఎలక్ట్రాన్-హోల్ జంటలు బాహ్య వలయం గుండా ప్రవహించి విద్యుత్ ఉత్పత్తి చేస్తాయి.

- సౌర ఘటములోని జంక్షన్ ఒకే పదార్థంతో చేసిన రెండు పొరలతో ఏర్పడితే ఆ జంక్షన్ ను **హోమో జంక్షన్ లేదా సజాతి జంక్షన్** అంటారు.
- సౌర ఘటములోని జంక్షన్ వేర్వేరు పదార్థములతో చేసిన పొరలతో ఏర్పడితే ఆ జంక్షన్ ను **హెటిరో జంక్షన్ లేదా విజాతి జంక్షన్** అంటారు.
- ఒక అర్థ వాహకం మరియు లోహము జంక్షన్ వద్ద ఉండే పొటెన్షియల్ ను **షాట్కీ అవరోధం** అంటారు.

<u>ఫోటో వోల్టాయిక్ ఘటము-అభిలక్షణాలు-తుల్య వలయం</u>

ఫోటో వోల్టాయిక్ ఘటము యొక్క తుల్య వలయం పటంలో చూపబడింది.



పటంలో చూపిన విధంగా షంట్ నిరోధం R_{SH} మరియు బాహ్య నిరోధం R గల ఒక డయోడ్ సమాంతరంగా ఉండే విద్యుత్ జనకం గా సౌర ఘటమును భావించవచ్చు. వలయంలో ప్రవహించే విద్యుత్ I అయితే

$$I = I_L - I_J$$

I_L = ఫోటో కరెంట్ , I_J = డయోడ్ కరెంట్

డయోడ్ కరెంట్

$$I_J = I_0\left(e^{eV/kT} - 1\right)$$

I_0 అనునది సంతృప్త విద్యుత్ ప్రవాహము.

K.V.Ganesh Kumar

V-I అభిలక్షణాలు

ఫొటో వోల్టాయిక్ ఘటములో వోల్టేజ్ మరియు కరెంట్ ల మధ్య సంబంధాన్ని ఈ క్రింది సమీకరణం తెలియజేస్తుంది.

$$I_J = I_0\left(e^{eV/kT} - 1\right)$$

ఫొటో వోల్టాయిక్ ఘటము యొక్క అభిలక్షణ వక్రం పటంలో చూపబడింది. ఈ గ్రాఫ్ నుండి, వోల్టేజ్ శూన్యం అయినపుడు కరెంట్ గరిష్టమవుతుంది. దీనినే సంతృప్త విద్యుత్ ప్రవాహం లేదా డార్క్ కరెంట్ I_{SC} అంటారు. వోల్టేజ్ పెరుగుతున్నప్పుడు ఇది ఇంచు మించు స్థిరంగా ఉండి ఒక నిర్దిష్ట వోల్టేజ్ వద్ద వేగంగా శూన్యం అవుతుంది. ఈ వోల్టేజ్ ను ఓపెన్ సర్క్యూట్ వోల్టేజ్ V_{OC} అంటారు. అదే విధంగా వలయంలోని పవర్ వోల్టేజ్ తో పాటూ సరళంగా పెరిగి ఒకానొక వోల్టేజ్ వద్ద గరిష్టమవుతుంది. అది ఓపెన్ సర్క్యూట్ వోల్టేజ్ V_{OC} వద్ద మరల శూన్యమవుతుంది. పవర్ గరిష్టమైనపుడు వలయంలోని వోల్టేజ్ మరియు కరెంట్ లను గరిష్ట పవర్ వోల్టేజ్ మరియు గరిష్ట పవర్ కరెంట్ I_m, I_V అంటారు.



సౌర ఘటము యొక్క గరిష్ట దక్షత

$$\eta_{max} = \frac{V_m I_m}{I_S A_C} = \frac{(FF)V_m I_m}{I_S A_C}$$

FF =ఫిల్ ఫాక్టర్

I_S =పతన సౌర వికిరణ తీవ్రత

A_C =సౌర ఘటము యొక్క వైశాల్యం

సౌర ఘటము యొక్క దక్షత కేవలం 15 % ఉంటుంది.

సౌర ఘటము యొక్క అల్ప దక్షతకు కారణాలు

- సౌర వికిరణము కారణంగా ఘటము ఉష్ణోగ్రత పెరిగినపుడు లీకేజ్ కరెంట్ కూడా పెరిగి దక్షతను ప్రభావితం చేస్తుంది. సిలికాన్ కు ప్రతీ డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత పెరుగుదలకు దక్షత 0.5 % తగ్గుతుంది.
- యాక్టివ్ ఫోటాన్స్ అదనపు శక్తిని ఉష్ణం రూపంలో కోల్పోతాయి.
- సౌర ఘటంలో ఉత్పత్తి అయిన ఎలక్ట్రాన్ల సంఖ్యకు మరియు సౌర ఘటముపై పతనం చెందిన ఫోటాన్ల సంఖ్యకు మధ్య నిష్పత్తిని **క్వాంటం దక్షత** గా నిర్వచిస్తారు.

K.V.Ganesh Kumar

- సౌర ఘటములో శ్రేణి నిరోధక నష్టాలను నివారించే మెటల్ కాంటాక్ట్స్, సౌర వికిరణం పతనం చెందే క్రియాశీలక వైశాల్యాన్ని తగ్గిస్తాయి.

K.V.Ganesh Kumar

Unit-IV

సౌర ఘటములు మరియు మాడ్యూల్స్ లో రకములు

నిర్మాణ సాంకేతికత మరియు ఉపయోగించే పదార్థాల ఆధారంగా సౌర ఘటములను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

- స్ఫటిక సిలికాన్ సౌర ఘటములు
- పలుచని పొర సౌర ఘటములు

స్ఫటిక సిలికాన్ సౌర ఘటములు

స్ఫటిక సిలికాన్ సౌర ఘటములు అత్యంత విస్తృతంగా ఉపయోగించే సౌర ఘటములు. వీటిని అర్ధవాహక గ్రేడ్ సిలికాన్ (Se-G) నుండి ఒక సన్నని పొర లాగా తయారుచేసి p–రకం మరియు n–రకం మాలిన్యాలతో మాదీకరణం చేస్తారు. స్ఫటిక సిలికాన్ సౌర ఘటములను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

- ఏక స్ఫటిక సిలికాన్ సౌర ఘటములు
- బహు స్ఫటిక సిలికాన్ సౌర ఘటములు

ఏక స్ఫటిక సిలికాన్ సౌర ఘటములు- నిర్మాణము-అభిలక్షణాలు

- ఏక స్ఫటిక సిలికాన్ నుండి తయారుచేసిన సౌర ఘటాలను ఏక స్ఫటిక సిలికాన్ సౌర ఘటాలు అంటారు.

నిర్మాణము:

1. ఇసుక లేదా సిలికా కు తగిన మొత్తంలో బొగ్గు ను కలిపి వేడి చేసి CO_2 మరియు 1 శాతం మాలిన్యాలు గల మెటలర్జికల్ గ్రేడ్ సిలికాన్ (MG-Si) ను తయారుచేస్తారు.
$$SiO_2 + 2C \rightarrow Si\,(MG - Si) + 2\,CO$$
2. ఈ మెటలర్జికల్ గ్రేడ్ సిలికాన్ కు HCl ను కలిపి సిలేన్ వాయువును తయారుచేస్తారు.
3. సిలేన్ వాయువును ద్రవీభవనం మరియు స్వేదనం చేసి 99.9 % స్వచ్ఛత గల సెమి కండక్టర్ గ్రేడ్ సిలికాన్ (SeG-Si) కడ్డీలను తయారుచేస్తారు.
4. ఈ కడ్డీలను 200 μm మందం గల వేఫర్స్ లాగా మార్చి బోరాన్ తో మాదీకరణం చేసి p–రకం వేఫర్ ను తయారుచేస్తారు.
5. p–రకం వేఫర్స్ ను ఫాస్ఫరస్ భాష్పాలు కలిగిన ఒక కొలిమి గుండా పంపి n–రకం ప్రాంతాన్ని కూడా తయారుచేస్తారు.

స్ఫటిక సిలికాన్ సౌర ఘటాల V-I అభిలక్షణాలు

స్ఫటిక సిలికాన్ సౌర ఘటము యొక్క అభిలక్షణ వక్రం పటంలో చూపబడింది. ఈ గ్రాఫ్ నుండి, వోల్టేజ్ శూన్యం అయినపుడు కరెంట్ గరిష్టమవుతుంది. దీనినే సంతృప్త విద్యుత్ ప్రవాహం లేదా డార్క్ కరెంట్ I_{SC} అంటారు. వోల్టేజ్ పెరుగుతున్నప్పుడు ఇది ఇంచు మించు స్థిరంగా ఉండి ఒక నిర్దిష్ట వోల్టేజ్ వద్ద వేగంగా శూన్యం అవుతుంది. ఈ వోల్టేజ్ ను ఓపెన్ సర్క్యూట్ వోల్టేజ్ V_{OC} అంటారు. అదే విధంగా వలయంలోని పవర్ వోల్టేజ్ తో పాటూ సరళంగా పెరిగి ఒకానొక వోల్టేజ్ వద్ద గరిష్టమవుతుంది. అది ఓపెన్ సర్క్యూట్ వోల్టేజ్ V_{OC} వద్ద మరల శూన్యమవుతుంది. పవర్ గరిష్టమైనపుడు వలయంలోని వోల్టేజ్ మరియు కరెంట్ లను గరిష్ట పవర్ వోల్టేజ్ మరియు గరిష్ట పవర్ కరెంట్ I_m, I_V అంటారు.

K.V.Ganesh Kumar



సౌర ఘటము యొక్క గరిష్ఠ దక్షత

$$\eta_{max} = \frac{V_m I_m}{I_S A_C} = \frac{(FF) V_m I_m}{I_S A_C}$$

FF =ఫిల్ ఫాక్టర్

I_S =పతన సౌర వికిరణ తీవ్రత

A_C =సౌర ఘటము యొక్క వైశాల్యం

అనుకూలతలు:

- ✓ దక్షత అధికము
- ✓ ముడి పదార్థమైన సిలికా యొక్క లభ్యత

ప్రతికూలతలు:

- ఖరీదైనది
- నిర్మాణ వ్యయం అధికం

బహు స్ఫటిక సిలికాన్ సౌర ఘటములు

- ➢ బహు స్ఫటిక సిలికాన్ తో తయారు చేసిన సౌర ఘటములను బహు స్ఫటిక సిలికాన్ సౌర ఘటములు అంటారు.

బహు స్ఫటిక సిలికాన్ లోని గ్రైన్ సరిహద్దుల కారణంగా వీటి దక్షత ఏక స్ఫటిక సిలికాన్ సౌర ఘటాల కంటే తక్కువగా ఉంటుంది. కానీ ఏక స్ఫటిక సిలికాన్ సౌర ఘటాలు ఖరీదైనవి మరియు వాటి నిర్మాణం సంక్లిష్టం. కావున బహు స్ఫటిక సిలికాన్ ను ఉపయోగించి అనేక స్ఫటిక తయారీ ప్రక్రియలలో సౌర ఘటాల తయారీ జరుగుతుంది. సౌర ఘటాలలో బహు స్ఫటిక సిలికాన్ ఉపయోగానికి కారణమైన ముఖ్యమైన అంశం

గ్రైన్ పరిమాణం 1 cm కంటే ఎక్కువ ఉండే బహు స్ఫటిక సిలికాన్ సౌర ఘటాల దక్షత ఏక స్ఫటిక సిలికాన్ సౌర ఘటాల దక్షతకు ఇంచు మించు సమానంగా ఉంటుంది.

బహు స్ఫటిక సిలికాన్ సౌర ఘటాల తయారీ ప్రక్రియలో భాగంగా అధిక గ్రైన్ పరిమాణం గల దీర్ఘ చతురస్రాకార కడ్డీలను అర్ధ వాహక గ్రేడ్ సిలికాన్ నుండి తయారుచేస్తారు. ఈ ప్రక్రియ తక్కువ గ్రైన్ పరిమాణం కలిగిన పొడవైన స్థూపాకార

K.V.Ganesh Kumar

కడ్డీలను తయారుచేసే ఏక స్ఫటిక సిలికాన్ సౌర ఘటాల తయారీ ప్రక్రియ కంటే సులభమైనది మరియు చౌకగా ఉంటుంది. అంతే కాక, తక్కువ స్వచ్ఛత మరియు అర్ధ వాహక గ్రేడ్ సిలికాన్ తో పోలిస్తే చౌకగా లభ్యమయ్యే సోలార్ గ్రేడ్ సిలికాన్ నుండి అధిక దక్షత గల బహు స్ఫటిక సిలికాన్ సౌర ఘటాలను తయారు చేయడం లాభదాయకం. ప్రస్తుతం వాడుకలో ఉన్న సౌర ఘటాలలో ఎక్కువ శాతం సోలార్ గ్రేడ్ సిలికాన్ నుండి తయారుచేసిన బహు స్ఫటిక సిలికాన్ సౌర ఘటాలే.

అనుకూలతలు:

- ✓ తక్కువ ఖర్చు
- ✓ తయారీ సులభం

ప్రతికూలతలు:

- ఏక స్ఫటిక సిలికాన్ సౌర ఘటాల దక్షత తో పోలిస్తే వీటి దక్షత స్వల్పం.

పలుచని పొర సౌర ఘటాలు

Cadmium Telluride సౌర ఘటము-నిర్మాణము-అనుకూలతలు మరియు ప్రతికూలతలు

అధిక దక్షత మరియు విష పూరితం కాని ముడి పదార్థం సిలికా యొక్క లభ్యత కారణంగా సిలికాన్ సౌర ఘటాలను విరివిగా ఉపయోగిస్తారు. కావున వీటిని మొదటి తరం సౌర ఘటాలు అంటారు. కానీ ఇటీవల, పలుచని పొరల సాంకేతికత ఆధారంగా పనిచేసే సౌర ఘటాల తయారీ మరియు వాడకం పెరిగింది. దీనికి ముఖ్యమైన కారణాలు

- ✓ **పలుచని పొర సౌర ఘటాలు సిలికాన్ సౌర ఘటాల కంటే చౌకగా లభ్యమవుతాయి.**
- ✓ **పలుచని పొర సౌర ఘటాల తయారీలో తక్కువ పదార్థం అవసరమవుతుంది.**

Cadmium Telluride (CdTe) ఒక కాంపౌండ్ అర్ధ వాహకం. దాని శక్తి అంతరం1.45 eV గా ఉండటం వల్ల దక్షత అధికంగా ఉంటుంది. అంతే కాక శక్తి అంతరం కంటే ఎక్కువ శక్తి గల ఫోటాన్లకు **Cadmium Telluride** యొక్క శోషణ గుణకం అధికంగా ఉంటుంది. కావున సౌర ఘటం తయారీకి తక్కువ మందం కలిగిన పదార్థం సరిపోతుంది. CdTe సౌర ఘటాల ప్రయోగశాల దక్షత 21 % గా ఉంటుంది. CdTe సౌర ఘటం యొక్క నమూనా పటంలో చూపబడింది.



నిర్మాణము:

- ➢ 1.5 μm నుండి 8 μm మందం కలిగిన p-రకం Cadmium Telluride ను 0.05 μm నుండి 0.3 μm మందం కలిగిన Cadmium Sulphide (CdS) తో జతపరిచి ఒక హెటిరో జంక్షన్ ను ఏర్పరుస్తారు.
- ➢ పారదర్శక వాహక ఆక్సైడ్ transparent conducting oxide (TCO) గా పిలవబడే టిన్ ఆక్సైడ్ ఫ్రంట్ కాంటాక్ట్ గా పనిచేస్తుంది.

- రాగి మరియు బంగారం తో చేసిన ఒక సన్నని పొర రేర్ కాంటాక్ట్ గా పనిచేస్తుంది.
- CdTe సౌర ఘటము యొక్క దక్షత 16.7 %. దక్షతను పెంచేందుకు నానో సాంకేతికత కలిగిన CdTe సౌర ఘటాలను అభివృద్ధి చేస్తున్నారు.

Copper Indium Gallium Diselenide(CIGS) సౌర ఘటము – నిర్మాణము-అనుకూలతలు మరియు ప్రతికూలతలు

అధిక దక్షత మరియు విష పూరితం కాని ముడి పదార్థం సిలికా యొక్క లభ్యత కారణంగా సిలికాన్ సౌర ఘట్టాలను విరివిగా ఉపయోగిస్తారు. కావున వీటిని మొదటి తరం సౌర ఘటాలు అంటారు. కానీ ఇటీవల, పలుచని పొరల సాంకేతికత ఆధారంగా పనిచేసే సౌర ఘటాల తయారీ మరియు వాడకం పెరిగింది. దీనికి ముఖ్యమైన కారణాలు

- ✓ **పలుచని పొర సౌర ఘటాలు సిలికాన్ సౌర ఘటాల కంటే చౌకగా లభ్యమవుతాయి.**
- ✓ **పలుచని పొర సౌర ఘటాల తయారీలో తక్కువ పదార్థం అవసరమవుతుంది.**

Copper Indium Gallium Diselenide (CIGS) ఒక కాంపౌండ్ అర్థ వాహకం. గాలియం పరిమాణాన్ని మార్చడం ద్వారా దీని యొక్క శక్తి అంతరాన్ని 1.01 eV నుండి 1.68 eV వరకు మార్చవచ్చును. ఈ కారణంగానే CIGS సౌర ఘటము అత్యధిక దక్షతను కలిగి ఉంటుంది.

నిర్మాణము:



- $0.05\ \mu m$ మందం గల ఒక సన్నని CdS పొరను $2\ \mu m$ నుండి $4\ \mu m$ మందం గల మరొక సన్నని CIGS పొరపై ఏర్పరిచి ఒక హెటిరో జంక్షన్ ను తయారుచేస్తారు.
- $0.1\ \mu m$ నుండి $0.3\ \mu m$ మందం గల జింక్ ఆక్సైడ్ ఫ్రంట్ కాంటాక్ట్ గా పనిచేస్తుంది.
- $1\ \mu m$ మందం గల molybdenum రేర్ కాంటాక్ట్ గా పనిచేస్తుంది.
- వికిరణ నష్టాన్ని తగ్గించడానికి $0.08\ \mu m - 1.2\ \mu m$ మందం గల ఒక అపరావర్తక పొరను ఏర్పరుస్తారు.
- Copper Indium Gallium Diselnide (CIGS) సౌర ఘటము యొక్క దక్షత 21 %. శక్తి అంతరం 1.48 eV ఉన్నప్పుడు అత్యధిక దక్షత 22.95 % ను పొందవచ్చును.

రూపరహిత సిలికాన్ సౌర ఘటము

స్ఫటిక సిలికాన్ సౌర ఘటాల దక్షత అధికమైనప్పటికీ అవి ఖరీదైనవి మరియు వాటి నిర్మాణం సంక్లిష్టం. ఉత్పాదక వ్యయాన్ని తగ్గించడానికి సిలికాన్ ను ఉపయోగిస్తారు. ఈ సౌర ఘటాలలో రూపరహిత సిలికాన్ యొక్క హైడ్రోజినేటెడ్ మిశ్రమాన్ని ముడి పదార్థంగా ఉపయోగిస్తారు. దీనిని **a-Si:H** తో సూచిస్తారు.

నిర్మాణము:

రూపరహిత సిలికాన్ సౌర ఘటములో ఈ క్రింది భాగాలుంటాయి.

- p–రకం రూపరహిత సిలికాన్

- ➢ మాదీకరణం చెయ్యని రూపరహిత సిలికాన్
- ➢ n–రకం రూపరహిత సిలికాన్

✓ దీనిని రసాయన ఆవిరి నిక్షేపణ సాంకేతికత ద్వారా తయారుచేస్తారు.

✓ Silane gas, హైడ్రోజన్ వాయువు మరియు కొన్ని డోపింగ్ ఏజెంట్స్ మిశ్రమాన్ని శూన్య పేటికలలో ఉంచుతారు.

✓ డై బోరేన్ ను p–రకం అర్ధవాహకానికి మరియు ఫాస్ఫయిన్ ను n–రకం అర్ధవాహకానికి ఉపయోగిస్తారు.

✓ Silane వాయువు విభజన చెంది, రూపరహిత సిలికాన్ ఒక గ్లాస్ పై నిక్షిప్తం చేయబడుతుంది.

అనుకూలతలు:

- ➢ ఆవిరి నిక్షేపణ సాంకేతికత ఆటోమొబైల్స్ కు అనువుగా ఉంటుంది కావున, సౌర ఘటాలను పెద్ద ఎత్తున తయారీ చెయ్యవచ్చును. ఈ కారణంగా సౌర ఘటాల నిర్మాణ వ్యయం తగ్గుతుంది.
- ➢ వీటినిముఖ్యంగా calculators మరియు గడియారాలలో ఉపయోగిస్తారు.

ప్రతికూలతలు:

- రూపరహిత సిలికాన్ సౌర ఘటాల దక్షత చాలా స్వల్పంగా ఉంటుంది.
- రూపరహిత సిలికాన్ సౌర ఘటాల దక్షత ప్రతీ సంవత్సరం తర్వాత 10 నుండి 20 శాతం తగ్గుతుంది.
- ఇవి ఫోటో వోల్టాయిక్ విద్యుత్ ఉత్పత్తికి అనువైనవి కావు.

బహుళ జంక్షన్ సౌర ఘటాలు

- రెండు లేదా అంత కంటే ఎక్కువ జంక్షన్ లను కలిగి ఉన్న సౌర ఘటాలను బహుళ జంక్షన్ సౌర ఘటాలు అంటారు.
- బహుళ జంక్షన్ సౌర ఘటాలలో వేర్వేరు శక్తి అంతరాలు కలిగిన రెండు లేదా అంత కంటే ఎక్కువ పదార్థాలు ఉండటం వల్ల అవి సౌర వికిరణాన్ని ఎక్కువ సమర్థవంతంగా శోషించుకొని ఒకే పదార్థంతో తయారయ్యే ఏక జంక్షన్ సౌర ఘటాలతో పోలిస్తే ఎక్కువ దక్షతను ఇస్తాయి
- రెండు జంక్షన్ లను కలిగి ఉన్న బహుళ జంక్షన్ సౌర ఘటాలను డబుల్ జంక్షన్ సౌర ఘటాలు అని మరియు మూడు జంక్షన్ లను కలిగిఉన్న ఘట్టాలను ట్రిపుల్ జంక్షన్ సౌర ఘటాలు అంటారు.
- డబుల్ జంక్షన్, ట్రిపుల్ జంక్షన్ లను ఉపయోగించడం ద్వారా రూపరహిత సిలికాల్ సౌర ఘటాల దక్షతను పెంచవచ్చును.
- ఉదాహరణకు మైక్రో మరియు నానో సిలికాన్ స్ఫటికాలతో తయారై బహుళ జంక్షన్ లను ఉపయోగించే సౌర ఘటాల దక్షత ఈ క్రింది విధంగా ఉంటుంది.

Type of cell	Area (cm^2)	Efficiency (%)
Double junction (a-Si:H/nc-Si:H)	14300	10.35
Triple junction (a-Si:H/a-Si Ge:H/nc-Si:H)	399.8	11.8
Triple junction (a-Si:H/μc-Si:H/ μc-Si:H)	1.043	13.6

K.V. Ganesh Kumar

➢ బహుళ జంక్షన్ సౌర ఘటాలను కాంపౌండ్ సెమి కండక్టర్ సౌర ఘటాలలో కూడా ఉపయోగిస్తారు. వీటిని ప్రధానంగా group III & V సోలార్ కలెక్టర్ లలో ఉపయోగిస్తారు.

Type of cell	Area (cm^2)	Efficiency (%)
Double junction GaInP/GaAs	0.999	31.6
Triple junction InGaP/GaAs/InGaAs	1.047	37.9

K.V.Ganesh Kumar

UNIT-V

సోలార్ ఫోటో వోల్టాయిక్ వ్యవస్థలు

శక్తి నిల్వ పద్ధతులు-ఎలక్ట్రో కెమికల్ స్టోరేజ్

సౌర వికిరణం అవిచ్ఛిన్నంగా ఉండదు కావున సౌర శక్తి ని వేర్వేరు పద్ధతులలో నిల్వ చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

ఎలక్ట్రో కెమికల్ శక్తి నిల్వ పద్ధతి:

ఎలక్ట్రో కెమికల్ కెపాసిటర్లను ఉపయోగించి సౌర శక్తిని నిల్వ చేయవచ్చు. వీటినే సూపర్ కెపాసిటర్లు లేదా అల్ట్రా కెపాసిటర్లు అంటారు. ఎలక్ట్రో కెమికల్ కెపాసిటర్లను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

- ➢ ఎలక్ట్రిక్ డబుల్ లేయర్ కెపాసిటర్లు (EDLC)
- ➢ సూడో కెపాసిటర్లు

ఎలక్ట్రిక్ డబుల్ లేయర్ కెపాసిటర్లు (EDLC)

- ✓ వీటిలో ఎలక్ట్రోడ్ లేదా ఎలక్ట్రోలైట్ ఇంటర్ఫేస్ లలో విద్యుదావేశం ఎలక్ట్రిక్ డబుల్ లేయర్లలో నిల్వ చేయబడుతుంది.
- ✓ ఇది ఒక ద్విగత ప్రక్రియ
- ✓ ఈ ప్రక్రియ జీవిత కాలం అనంతం

సూడో కెపాసిటర్లు:

ఈ కెపాసిటర్లలో విద్యుదావేశం ఎలక్ట్రిక్ డబుల్ లేయర్లలోనే కాకుండా వేగవంతమైన ఆక్సిడేషన్ చర్యలు మరియు అయాన్ intercalation ద్వారా కూడా విద్యుదావేశం నిల్వచేయబడుతుంది.

ఈక్రింది పదార్థాలను ఎలక్ట్రోడ్ లుగా ఉపయోగిస్తారు.

- కార్బన్ ఆధారిత
- పరివర్తన లోహ ఆక్సైడ్ లు
- కండక్టింగ్ పాలీమర్స్

ఎలక్ట్రోలైట్ గా ఉపయోగించే పదార్థాలు

- సజల ఎలక్ట్రోలైట్స్
- సేంద్రియ ఎలక్ట్రోలైట్స్
- ఆయానిక ద్రవాలు

Rangone గ్రాఫ్:

శక్తి సాంద్రత ను అక్షంపై మరియు సామర్థ్య సాంద్రత ను అక్షం పై తీసుకొని గీసిన గ్రాఫ్ ను **Rangone** గ్రాఫ్ అంటారు. ఇది ఎలక్ట్రో కెమికల్ కెపాసిటర్స్ యొక్క పనితీరును తెలియజేస్తుంది.

Rangone గ్రాఫ్ లో చూపిన విధంగా

- ➢ బ్యాటరీలు మరియు ఫ్యూయల్ సెల్స్ అధిక శక్తి సాంద్రత మరియు అల్ప సామర్థ్య సాంద్రతను కలిగి ఉంటాయి.
- ➢ కెపాసిటర్స్ అల్ప శక్తి సాంద్రత మరియు అధిక సామర్థ్య సాంద్రత ను కలిగి ఉంటాయి.
- ➢ ఎలక్ట్రోకెమికల్ కెపాసిటర్స్, గతిపాలక చక్రాల శక్తి సాంద్రత మరియు సామర్థ్య సాంద్రత బ్యాటరీలు మరియు కెపాసిటర్స్ కు మధ్యస్థంగా ఉంటాయి.

K.V.Ganesh Kumar



ఘన స్థితి బ్యాటరీ

సౌర వికిరణం అవిచ్ఛిన్నంగా ఉండదు కావున సౌర శక్తి ని వేర్వేరు పద్ధతులలో నిల్వ చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

- ✓ Li-ion లేదా Li-పాలిమర్ బ్యాటరీలలో ఉపయోగించే ద్రవ లేదా పాలిమర్ జెల్ ఎలక్ట్రోలైట్‌లకు బదులుగా ఘన ఎలక్ట్రోడ్‌లు మరియు ఘన ఎలక్ట్రోలైట్‌లను ఉపయోగించే బ్యాటరీలను ఘన స్థితి బ్యాటరీలు అంటారు.

ఘన స్థితి బ్యాటరీలలో ఉపయోగించే పదార్థాలు:

- ➢ సిరామిక్స్: లిథియం ఆర్థోసిలికేట్, గాజు, సల్ఫైడ్లు
- ➢ ఘన పాలిమర్‌లు

అనువర్తనాలు

- ➢ పేస్‌మేకర్‌లు
- ➢ RFIDలు
- ➢ ధరించగలిగే పరికరాలు

ప్రయోజనాలు:

- ➢ సాలిడ్ స్టేట్ బ్యాటరీలు అధిక శక్తి సాంద్రతను కలిగి ఉంటాయి
- ➢ ఆర్గానిక్ ఎలక్ట్రోలైట్స్ వంటి విష పదార్థాల వాడకం నివారించబడుతుంది.
- ➢ ఘన ఎలక్ట్రోలైట్‌లు దహనం చెందవు.
- ➢ వేగవంతమైన ఛార్జింగ్
- ➢ అధిక వోల్టేజ్ లను ఉత్పత్తి చేయవచ్చు
- ➢ ఎక్కువ బ్యాటరీ సైకిల్స్
- ➢ ఘన స్థితి బ్యాటరీల శక్తి సాంద్రత Li-ion బ్యాటరీల కంటే ఎక్కువగా ఉంటుంది

ప్రతికూలతలు:

K.V.Ganesh Kumar

- సాలిడ్ స్టేట్ బ్యాటరీలు ఖరీదైనవి
- ఈ బ్యాటరీలు పనిచేయడానికి అల్ప ఉష్ణోగ్రతలు అవసరం. ఎలక్ట్రిక్ కాంటాక్ట్ పోకుండా ఉండటానికి అధిక పీడనం అవసరం
- యానోడ్ మరియు కాథోడ్‌లో వోల్టేజ్ మార్పు కారణంగా యాంత్రిక వైఫల్యం సంభవించే అవకాశం

Rangone గ్రాఫ్:

శక్తి సాంద్రత ను అక్షంపై మరియు సామర్థ్య సాంద్రత ను అక్షం పై తీసుకొని గీసిన గ్రాఫ్ ను **Rangone** గ్రాఫ్ అంటారు. ఇది ఘన స్థితి బ్యాటరీల యొక్క పనితీరును తెలియజేస్తుంది.

Rangone గ్రాఫ్ లో చూపిన విధంగా

- ఘన స్థితి బ్యాటరీలు మరియు ఫ్యూయల్ సెల్స్ అధిక శక్తి సాంద్రత మరియు అల్ప సామర్థ్య సాంద్రతను కలిగి ఉంటాయి.
- కెపాసిటర్స్ అల్ప శక్తి సాంద్రత మరియు అధిక సామర్థ్య సాంద్రత ను కలిగి ఉంటాయి.
- ఎలక్ట్రోకెమికల్ కెపాసిటర్స్, గతిపాలక చక్రాల శక్తి సాంద్రత మరియు సామర్థ్య సాంద్రత బ్యాటరీలు మరియు కెపాసిటర్స్ కు మధ్యస్థంగా ఉంటాయి.



మోల్టెన్ సాల్వెంట్ బ్యాటరీ

సౌర వికిరణం అవిచ్చిన్నంగా ఉండదు కావున సౌర శక్తి ని వేర్వేరు పద్ధతులలో నిల్వ చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

- ✓ ఎలక్ట్రోలైట్స్ గా మోల్టెన్ సాల్ట్స్ ను ఉపయోగించే బ్యాటరీలను మోల్టెన్ సాల్వెంట్ బ్యాటరీలు అంటారు.

మోల్టెన్ సాల్వెంట్ బ్యాటరీల లోని భాగాలు గది ఉష్ణోగ్రత వద్ద ఘన స్థితిలో ఉంటాయి. ఈ కారణంగా వీటిని చాలా కాలం పాటు క్రియా రహితంగా నిల్వ ఉంచవచ్చు.

విశిష్ట అనుకూలత:

- ✓ అధిక శక్తి సాంద్రత మరియు అధిక సామర్థ్య సాంద్రత

ఈ బ్యాటరీలను ప్రధానంగా గ్రిడ్ శక్తి నిల్వ వంటి అధిక శక్తి అవసరాలకు ఉపయోగిస్తారు. బ్యాటరీ క్రియాశీలకంగా ఉన్నప్పుడు కాథోడ్, ఆనోడ్ మరియు ఎలక్ట్రోలైట్ లు వాటి సాంద్రతలలోని తారతమ్యాల కారణంగా వేరుచేయబడతాయి. అధిక అయానిక వాహకత కలిగి మధ్య భాగంలో ఉండే మోల్టెన్ సాల్ట్ బ్యాటరీ ఎలక్ట్రోలైట్ గా పనిచేస్తుంది.

మోల్టెన్ సాల్వెంట్ బ్యాటరీలలో రకాలు:

- థర్మల్ (రీచార్జిబుల్ కాని బ్యాటరీలు) బ్యాటరీలు
- సోడియం-సల్ఫర్ బ్యాటరీలు
- సోడియం-నికెల్ క్లోరైడ్ బ్యాటరీలు
- ద్రవ లోహ బ్యాటరీలు

ప్రయోజనాలు:

- ✓ తక్కువ ధర ఉండే పదార్థాల వినియోగం
- ✓ అధిక జీవిత కాలం

ప్రతికూలతలు:

- క్రియాశీలక ఉష్ణోగ్రత అధికము. కానీ గ్రిడ్ వంటి అధిక శక్తి అనువర్తనాలలో ఈ ఉష్ణోగ్రతలను పొందవచ్చును.

లెడ్ ఆసిడ్ బ్యాటరీ

సౌర వికిరణం అవిచ్ఛిన్నంగా ఉండదు కావున సౌర శక్తి ని వేర్వేరు పద్ధతులలో నిల్వ చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

- ✓ లెడ్ ప్లేట్ ను కాథోడ్ గా, లెడ్ డయాక్సయిడ్ ను ఆనోడ్ గా మరియు గాఢ సల్ఫ్యూరిక్ ఆమ్లం ఎలక్ట్రోలైట్ గా ఉపయోగించే బ్యాటరీలను లెడ్ ఆసిడ్ బ్యాటరీలు అంటారు. ఇవి అత్యంత విస్తృతంగా ఉపయోగించే రీఛార్జబుల్ బ్యాటరీ. ఈ బ్యాటరీలను ప్రధానంగా ఆటోమొబైల్ బ్యాటరీలలో ఉపయోగిస్తారు.

పనిచేయు సూత్రం:

లెడ్-యాసిడ్ బ్యాటరీలో క్రింది రసాయన చర్యలు జరుగుతాయి.

Cathode:

$$Pb(S) + HSO_4^- + H_2O \rightarrow 2e^- + PbSO_4(S) + H_3O^+(aq)$$

Anode:

$$PbO_2(S) + HSO_4^-(aq) + 3H_3O^+(aq) + 2e^- \rightarrow PbSO_4(S) + 5H_2O$$

రెండు ఎలక్ట్రోడ్ల వద్ద లెడ్ సల్ఫేట్ ఏర్పడుతుంది.

ప్రయోజనాలు:

- ✓ లెడ్-యాసిడ్ బ్యాటరీలు సుదీర్ఘ జీవితకాలం కలిగి ఉంటాయి
- ✓ ఇవి ఖరీదైనవి కావు

ప్రతికూలతలు:

- ✓ తక్కువ సామర్థ్యం

గతిపాలక చక్రం

సౌర వికిరణం అవిచ్ఛిన్నంగా ఉండదు కావున సౌర శక్తి ని వేర్వేరు పద్ధతులలో నిల్వ చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

- ✓ గతిపాలక చక్రం అనేది యాంత్రిక శక్తి రూపంలో శక్తిని నిల్వ చేసే పరికరం.

K.V.Ganesh Kumar

ఇది తిరిగే చక్రం (లేదా) రోటర్‌ని ఉపయోగించి సౌర వికిరణం నుండి ఉత్పత్తి అయినా విద్యుత్ శక్తిని యాంత్రిక శక్తిగా మారుస్తుంది. ఇది యాంత్రిక శక్తిని విద్యుత్ శక్తిగా మార్చడానికి అదే రోటర్‌ను ఉపయోగిస్తుంది. సౌర శక్తిని నిల్వ చేయడానికి గతిపాలక చక్రం లెడ్ యాసిడ్ బ్యాటరీలకు ఒక ప్రత్యామ్నాయం.గతిపాలక చక్రంలో ఒక నిర్దిష్ట అక్షం చుట్టూ భ్రమణం చెందే ద్రవ్యరాశి ఉంటుంది. ω అనేది భ్రమణం చేసే వస్తువు కోణీయ వేగం మరియు I అనేది జడత్వ భ్రామకం అయితే, భ్రమణ గతి శక్తికి సమీకరణం

$$E = \frac{1}{2} I\omega^2$$

కావున భ్రమణ శక్తి ఈ క్రింది అంశాలపై ఆధారపడుతుంది.

- ✓ కోణీయ వేగం యొక్క వర్గానికి అనులోమానుపాతంలో
- ✓ జడత్వ భ్రామకానికి అనులోమానుపాతంలో

కావున కోణీయ వేగం మరియు జడత్వ భ్రామకం గరిష్టంగా ఉండే విధంగా గతిపాలక చక్రాన్ని రూపొందిస్తే అది నిల్వ ఉంచుకునే శక్తి కూడా గరిష్టమవుతుంది. 100 kW నుండి 2 MW ఔట్ పుట్ పవర్ 12 నుండి 60 సెకన్ల పాటు అవసరమైన సందర్భాలలో గతిపాలక చక్రాన్ని ఉపయోగిస్తారు.

Rangone గ్రాఫ్:

శక్తి సాంద్రత ను అక్షంపై మరియు సామర్ధ్య సాంద్రత ను అక్షం పై తీసుకొని గీసిన గ్రాఫ్ ను **Rangone** గ్రాఫ్ అంటారు. ఇది ఘన స్థితి బ్యాటరీల యొక్క పనితీరును తెలియజేస్తుంది.

Rangone గ్రాఫ్ లో చూపిన విధంగా

- ➢ ఘన స్థితి బ్యాటరీలు మరియు ఫ్యూయల్ సెల్స్ అధిక శక్తి సాంద్రత మరియు అల్ప సామర్ధ్య సాంద్రతను కలిగి ఉంటాయి.
- ➢ కెపాసిటర్స్ అల్ప శక్తి సాంద్రత మరియు అధిక సామర్ధ్య సాంద్రత ను కలిగి ఉంటాయి.
- ➢ ఎలక్ట్రోకెమికల్ కెపాసిటర్స్, గతిపాలక చక్రాల శక్తి సాంద్రత మరియు సామర్ధ్య సాంద్రత బ్యాటరీలు మరియు కెపాసిటర్స్ కు మధ్యస్థంగా ఉంటాయి.



S.I

Types and applications, Antireflective coatins.

* **వరణ తలాలు రకాలు మరియు అనువర్తనాలు వ్యతిరేక పరావర్తన పూతలు :-**

వ్యాపారాత్మకంగా చూసినప్పుడు కాపర్ ఆక్సైడ్ యొక్క ఉపరితలాలు వరణాత్మకాలుగ పని చేస్తాయి. సోడియం హైడ్రాక్సైడ్ మరియు సోడియం క్లోరైట్ ల తో చర్య జరిపిన వేడి (ద్రావణము తో) సుభ్రపరచబడిన మరియు polish చేయబడిన cupper clad ను ఉంచినప్పుడు జరిగే రసాయన చర్య ద్వారా ఏర్పడిన cupper ఆక్సైడ్ పొర వరణ తలముగ పని చేస్తుంది. ఈ విధంగా తయారైన ఈ వరణ తలము యొక్క శోషణం (α) మరియు ఉద్గారత ($100^\circ C$ వద్ద) వరుసగా 0.84 and 0.17 గా ఉంటుంది.

అల్యూమినా క్లోరైడ్ లోహ కణాల మిశ్రమాలను వరణ తలాలుగ ఉపయోగిస్తారు. వీటిని "cermets" అంటారు. ఇవి అల్యూమినా లో కలిసిన నికెల్ సూక్ష్మకణాలను కలిగి ఉంటాయి. వీటి తక్కువగా ఉండే సౌర వికిరణ పరావర్తనం అధికంగా శోషణం చేసుకుంటాయి. పరావర్తన నికెల్ పొరపై వీటిని deposite చేసినప్పుడు కూడ మంచి వరణ తలాలుగా పని చేస్తాయి. వీటిని వ్యతిరేక పరావర్తన పూతలు అంటారు.

M2 sem

సమతల పలక గ్రాహకం [Flat plate collector] :-

ఇది 1.7 నుండి 2.9 cm^2 వైశాల్యం కలిగి దీర్ఘచతురస్రాకారంలో నిర్మితమయ్యి ఉంటుంది. సమతల గ్రాహక పలకలు సూర్య మరియు వ్యాప్త సౌర వికిరణాలను సేకరించి శోషణం చేసుకుంటాయి. తక్కువ ఉష్ణోగ్రతలలో కూడ సూర్య వికిరణం లేకపోయినప్పటికీ ప్రభావవంతంగా పని చేస్తాయి. ఉష్ణ శోషణం చేసే ద్రవాల ఆధారంగా వీటిని రెండు రకాలుగ విభజించవచ్చు.

* ద్రవ ఉష్ణ గ్రాహకాలు.
* సౌర గాలి హీటర్ లు

ద్రవ ఉష్ణ గ్రాహకాలు :-

గృహాల నీటిని వేడి చేయడానికి మరియు భవనాల కొరకు జలద్రావణాల తయారీకి ఉపయోగిస్తారు.

Scanned with OKEN Scanner

సౌర గాలి హీటర్లు :-

గాలి లేదా వాయువులను వేడి చేసే గ్రాహకాలను సౌర గాలి హీటర్లు అంటారు.

సమతల పలక గ్రాహకం లో ముఖ్యంగా 5 భాగాలు ఉంటాయి.

→ ఒక పారదర్శక కవరు లో ఒకటి లేదా రెండు పొరలుగా గాజు పలకలను కలిగి ఉంటుంది.

→ నీరు, గాలి ప్రవాహాన్ని సమాంతరంగా [illegible] గ్రాహక పలక తో జతచేయబడిన గొట్టాలు, రేకులు [illegible] జతచేయబడి ఉంటుంది.

→ గ్రాహక పలక సాధారణంగా [illegible] కలిగి ఉన్న భాగాలు గాలి హీటర్ ను [illegible] ఉంటాయి.

→ గ్రాహకం యొక్క [illegible] ఉష్ణ వాహకం కలిగి [illegible] భాగాలలో ఉష్ణ నష్టం తగ్గించబడుతుంది.

→ గ్రాహకం మొత్తం వాతావరణం నుండి రక్షించుటకు ఒక ధృఢ పెట్టె ఉంటుంది.

S.I ***
10m

liquid heating type (FPC) :-

ద్రవాలను వేడి చేసే రకం సమతల పలక గ్రాహకం :-



ఇది గొట్టం ఆకారంలో ఉన్న ఒక పలక దీనిలో సౌర వికిరణాన్ని గ్రహించుటకు ఒక సమతల ఉపరితలం ఉంటుంది. దీనిని గ్రాహక ఉపరితలం అంటారు. Cu, [illegible] కలిగి ఉన్న లోహపు పలక కు [illegible] చేయబడిన గొట్టంలో ఉష్ణ సంధానం చేయబడి ఉంటుంది. ఈ గ్రాహక పలక సాధారణంగా 1-2 mm మందం కలిగి ఉంటుంది. గొట్టాల వ్యాసం 1-1.5 mm గా ఉంటుంది. గ్రాహక పలక క్రింది భాగంలో వెల్డింగ్ చేయబడి [illegible] చేయబడుతుంది.

[illegible] వీటి మధ్య [illegible] ఉంటుంది. bonding అథవా clamping చేయబడిన గొట్టాలు

పటంలో d మరియు 'e' లో చూపినట్లు అడుగులు కలిగి ఉండును. f' బుడగ ఆకారంలో ఉన్న గొట్టాన్ని సూచిస్తుంది. దీని వల్ల పలకకు గొట్టానికి మధ్య ఉష్ణ బంధం ఏర్పడుతుంది.

పొర ఉష్ణతలం నుండి నీటి ప్రవాహానికి చేయుటకు గొట్టం పలక నుండి ఉష్ణాన్ని బదిలీ చేయవచ్చును. ఉష్ణ నష్టం తగ్గించుటకు గొట్టం పలక వెనుక వైపు 5-10 cm మందం గల ఉష్ణ బంధకాన్ని ఏర్పాటు చేస్తారు. సాధారణంగా ఉష్ణబంధకంగా పదార్థంగా ఖనిజల ఉన్ని గాని, గ్లాస్ ఉన్ని గాని లేదా fiber glass గాని ఉపయోగిస్తారు.

గొట్టం పై ఉండే కవర్ ఆకారానికి సమాంతరంగాను, పలక ఆకారానికి దగ్గరగాను ఉండేటట్లు అలానే గాజుతో తయారు చేయాలి. అతి మందం 3mm - 4mm వరకు ఉంటుంది.

hidden గొట్టాల వ్యాసం సాధారణంగా 2 - 2.5 cm కలిగి ఉంటుంది. ఈ గొట్టాల పొడవు నీటి ప్రవాహానికి సరిపడే విధంగా ఏర్పాటు చేస్తారు. గొట్టం పలకకు గొట్టాలకు సాధారణంగా రాగి లోహాన్ని ఉపయోగిస్తారు.

















Scanned with OKEN Scanner

M2

శక్తి తుల్యత సమీకరణం :-

సౌర గ్రాహకం యొక్క ఉపరితలము దాని శక్తి ద్వారా పరిగణిస్తారు. ఈ శక్తి ఎంత వరకు శోషకంలో ఉపయోగపడే శక్తిగాను మరియు ఎంత వరకు శక్తి నష్టంగా మారుతుందో తెలియజేస్తుంది. ఈ సందర్భంలో జరిగే ఉష్ణ నష్టాలను 3 రకాలుగా వర్గీకరించవచ్చు.

1. వాహక నష్టాలు :-

సౌరశక్తి ఉష్ణ వాహకత గుణకం విలువ 0.69 W/m-K కన్నా తక్కువ ఉన్నప్పుడు back losses నష్టంగా ఉంటుంది.

2. సంవహన నష్టాలు :-

గ్రాహక కవర్ల మధ్య గాలి అంతరం 1.25 నుండి 2.5 cm ఉన్నప్పుడు సంవహన నష్టాలు కనిష్ట స్థాయిలో ఉంటాయి.

3. వికిరణ నష్టాలు :-

సౌర వ్యవస్థలలో సౌర గ్రాహక కూడలు అధిక శోషణ 0.9 మరియు తక్కువ ఉద్గారతకు 0.1 ఉన్నప్పుడు వికిరణ నష్టాలు తగ్గించబడతాయి. కాబట్టి వరణాత్మక పూతలు ఉష్ణ నష్టాలను తగ్గించి గ్రాహక సామర్థ్యాన్ని పెంచుతాయి.

స్థిరమైన స్థితిలో ఉన్నప్పుడు లభించే ఉపరితలం గ్రహించిన శక్తి మరియు ఉష్ణ పరిసరాల వలన జరిగే ఉష్ణ నష్టం = సౌర గ్రాహకం నుండి వచ్చే లబ్ధి కాబడిన ఉపయోగపడే ఉష్ణం. ఈ సూత్రాన్ని క్రింది సమీకరణం ద్వారా తెలియజేయవచ్చు.

$$Q_U = A_C\left[H_R(\tau\alpha)_e - U_L(t_p - t_a)\right]$$

ఇక్కడ Q_U = ఉపరితల గ్రాహకం నుండి వచ్చిన లబ్ధి కాబడిన ఉపయోగపడే శక్తి

A_C = గ్రాహకం వైశాల్యం m^2 లలో

H_R = గ్రాహకం ఉపరితలం గ్రహించిన సౌరశక్తి

H = నేరుగా లేదా వ్యాపన వికిరణం ఏకాంక వైశాల్యం గల ఉపరితలంపై పతనం చెందే రేటు.

R = గ్రాహక ఉపరితలాలకు నేరుగా లేదా వ్యాపన వికిరణాలకు వర్తించే కారకం.

నేరు మరియు వ్యాపన వికిరణ సౌర వికిరణాలు $\tau\alpha$ విలువలు ఉపరితలం చెందే పతన కోణం పై ఆధారపడుతుంది. నేరు వ్యాపన శక్తి $H_b R_b$ మరియు వ్యాపన వికిరణ శక్తి $H_d R_d$ తీసుకుంటే ఈ రెండింటి మొత్తం HR_s సూచించబడుతుంది.

Scanned with OKEN Scanner

τ అనేది సౌర్యశక్తి తలముపై చేరుకునే సౌర వికిరణాలలోని భాగం దీనిని "ఉత్తారకత" అందురు.

α అనేది సౌర్యశక్తిని చేరిన సౌరశక్తిలోని భాగం, దీనిని "శోషకత" అందురు.

$(\tau.\alpha)_c$ అనేది నేరు మరియు విసరణ వికిరణాలకు cover system యొక్క ఉత్తారకత శోషకతల లబ్ధానికి సమానము.

U_L = సరాసరి ఉష్ణనష్ట గుణకము. ఇది ప్లేట్ ఉపరితలం నుండి పరిసరాలకు ఉష్ణమార్పిడి జరిగే రేటును సూచిస్తుంది.

t_p = సౌర్యశక్తి ప్లేట్ ఉపరితలంపై ఉండే సరాసరి ఉష్ణోగ్రత

t_a = వాతావరణ ఉష్ణోగ్రత (°C లలో)

మొత్తం ప్లేట్ కి శక్తి నిల్వల సమీకరణాన్ని క్రింది విధంగా వ్రాస్తాము.

$$A_C\left[H_R(\tau\alpha)_b + H_R(\tau.\alpha)_b\right] = Q_U + Q_L + Q_S$$

ఇక్కడ Q_U = సౌర ఉష్ణ ద్రవ్యరాశిలో ఉపయోగపడే ఉష్ణమార్పిడి రేటు.

Q_L = వాహన, సంవహన, వికిరణ పద్ధతుల్లో ప్లేట్ నుండి పరిసరాలకు ఉష్ణనష్టం జరిగే రేటు.

Q_S = ప్లేటులో నిల్వ ఉన్న శక్తి రేటు.

collecter efficiency [ప్లేట్ సామర్థ్యం]:-

ఒక్కొక్క కాలంలో ఉపయోగపడే శక్తికి, అదే కాలంలో పతనం చెందు సౌర శక్తికి గల నిష్పత్తిని "ప్లేట్ సామర్థ్యం" అందురు.

imp Evacuated $\eta_c = \dfrac{\int Q_U \cdot dT}{\int H_R \cdot dT}$

~~Evacuated~~ tubular collector [ట్యూబ్యులర్ కలెక్టర్లు] (A) వర్గం:-

వాహక మరియు సంవహన పద్ధతుల్లో ఉష్ణనష్టం, సాధారణ ప్లేట్ వల్ల అధికం అవుతున్నాయి. ఉష్ణనష్టం తగ్గించడం కోసం ... ప్లేట్ చుట్టూ ... cover గా వాడతారు. ప్లేట్ లేదా Tubular modules కలిగి ఉంటుంది.

పటంలో చూపినట్లు, సూర్యకిరణ ప్రసారం గాజు పలకల్లో
లో ఈ module లో ఒక లేయర్ గాలిపొర పలక ఉండి, కాబట్టి
రెండు వేర్వేరు పలకలు అమర్చబడి ఉంటాయి. ఈ గాలిపొర వల్ల
కలు తరగా ఉష్ణోగ్రత స్థిరంగా ఉంటుంది. గ్లాస్ కవరు లో
రెండు పలకలు కలుపబడి వేర్వేరు స్థానంలో వేయబడినట్లు
చేస్తాయి. దీనిలో ఒక పలకం వేసిన ఆధారంగాను, రెండవది
విలువలకు చేరువుగా చేస్తాయి. దీనిలో ఒక పలకం వేసిన
ఆధారం ఉంటుంది. సూర్యకిరణ పలకలలోనికి, గాలి పలకలకి
ఒక లేయర్ ఆధారంగాను ఉంటుంది. సూర్యకిరణ పలకలకి
గాలి పలకలకి ఒక లేయర్ నీలు ఉంటుంది. దీని యొక్క డిజైన్
పటం (h) లో చూపినట్లు ఉంటుంది.

ఈ డిజైన్‌లో గ్లాస్ కవరు అవసరం లేదు. సూర్య
కిరణం చేయబడి గాజులో ప్రయాణించిన తరువాత ఒక కేంద్రం
పలకల మధ్య ఉంటుంది. దీనిలో విలువల రెండు పలకల మధ్య
మాధ్యమ పలకం ఉంటుంది. మధ్య పలకం యొక్క విలువల వలన
గాలిని ఆపగలిగేలా చేస్తుంది. దీని చుట్టూ ఉండే వరకూ
స్థిరత కలిగి ఉంటుంది. పలకం మధ్య పలకం ఆధారం లోనికి
వేడిని పంపిస్తుంది. స్థిరత కలిగి ఉంటుంది.

సాధారణ సమతల గ్రాహక పలకలు వాడినప్పుడు
సూర్యకిరణ ఉష్ణోగ్రతల గ్రాహకం ఎక్కువ చాలా తక్కువ.
కనుక ఒక్కోసారి ఉష్ణోగ్రతలు 100 - 130°C కావాలనుకున్నపుడు
సాంద్రీకృత పలకలు ఉపయోగిస్తాం.

సౌర ఉష్ణశక్తి అనువర్తనాలు.

సౌర ఉష్ణ మరియు చల్లబరిచే వ్యవస్థ :-

Solar passive heating and coling systems.

భవనాలు లేదా ఇల్లు అనుకూల ఉష్ణోగ్రతను నిర్వహించడానికి వేడి చేయడం లేదా చల్లబరచడానికి సౌరశక్తిని ఉపయోగిస్తారు. ఇందులో ఎటువంటి యాంత్రిక సాధనాలు లేకుండా కేవలం ఉష్ణ వాహన, సంవహన, వికిరణ ప్రక్రియల ద్వారా ఉష్ణ ప్రవాహం జరిగేటట్లు భవనాన్ని రూపొందిస్తారు. ఈ విధంగా రూపొందించిన భవనాన్ని "సౌరగృహము" అంటారు.

వేడి లేదా చల్లని వ్యవస్థలు యాంత్రిక పరికరాలు కలిగి ఉంటాయి. ఉదా: పంపు బ్లోయర్ (Blower) మొదలైన వ్యవస్థల ద్వారా ప్రసరించే ద్రవాలు ఉష్ణాన్ని సరఫరా చేస్తాయి. కావున గృహ నిర్మాణంలో ప్రత్యేక మార్పులు చేయనవసరం లేదు. కాని సౌరశక్తి నిష్క్రియాత్మక తాపన (Solar passive heating) లో గృహ నిర్మాణం మరియు వస్తు ఎంపికలో జాగ్రత్త చాలా అవసరము. కానీ ఈ సందర్భంలో ఖర్చు కూడా చాలా తక్కువగా ఉంటుంది.



సౌరగృహం passive space heating పద్ధతిలో చూపించబడింది. దక్షిణం వైపు గోడను కలిగిన దీనిని Trombe wall అంటారు. దీనిని కాంక్రీటు, రాయి, ఇటుక, ఇసుకలతో కలిపి ఉష్ణం నిల్వ ఉండేటట్లు నిర్మిస్తారు. గోడపైన ఒకటి లేదా రెండు పొరల గాజు పలకలను అమర్చుతారు. దక్షిణం వైపు గోడకు మరియు గాజు లేదా ప్లాస్టిక్ షీటుల మధ్యలో ఖాళీ ప్రదేశాల

ఉండేటట్లు నిర్మిస్తారు. బయటి ద్వారా గదిలోకి చల్లటిగాలి వచ్చి
వేడైన గాలి వెంటిలేటర్ల పైకి కదిలి బయటకు వెళ్తుంది.
చల్లని గాలి క్రింది నుండి లంబంగా ఖాళీగా ఉన్న స్థానంలోకి
ప్రవేశిస్తుంది. ఇలా రెండు రకాల గాలి ఉన్న గాలి వేడెక్కినప్పుడు
పై వెంటిలేటర్ల ద్వారా పంపిస్తారు. ఉష్ణప్రసరణ ద్వారా కలిగిన మార్పుల
ద్వారా వెంటిలేటర్ల వద్ద ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఇటువంటి
ఉష్ణప్రక్రియల సహజసిద్ధం. నిర్వహణ ఉష్ణం ప్రవాహంలో మార్పులు
చేస్తే వీటిపై ఉన్న Dempens అమర్చారు.



దీనిని "సౌర చిమ్నీ (చిమ్నీ)" అంటారు. ఇవి ఉష్ణోగ్రతల వ్యత్యాసం
ఉపయోగపడేటట్లు నిర్మించబడి passive cooling అని అంటారు.
ఇందులో ఎలాంటి యంత్రాలు లేకుండా కేవలం గాలి ద్వారా ఉన్న గాలి
సౌర వికిరణం వల్ల వేడెక్కుతుంది. వేడెక్కిన గాలి పైకి
కదిలి పైన నుండి వెలుపలికి వెళ్తుంది. ఇదే సమయంలో చల్లని
గాలి క్రింది భాగం నుండి లోపలికి వస్తుంది. ఫలితంగా గదిలోకి
బయట వైపు ఉన్న వెలుపలి గాలి కంటే చల్లని గాలి లోపలికి
ప్రవేశిస్తుంది.

(SHWS)

impt

సౌర వేడి నీటి తాపన వ్యవస్థ (solar hot water system):-

* సౌర ఉష్ణ శక్తిని ఉపయోగించి సూర్యకాంతితో నీటిని వేడిచేయు
సాధనాన్ని "నీటి తాపన వ్యవస్థ" (SHWS) అంటారు.

* సౌరశక్తి నీటి తాపన వ్యవస్థ ఈ క్రింది భాగాలను
కలిగి ఉంటుంది.
(a) సేకరణ యూనిట్
(b) ఇన్సులేటెడ్ స్టోరేజ్ ట్యాంక్
(c) వేడినీరు ఇన్సులేటెడ్ పంపిణీ గొట్టాలు.
* సేకరణ యూనిట్లలో ఒక ఫ్లాట్ ప్లేట్ సేకరణి (FPC) లేదా
ఖాళీ చేసిన గాజు ట్యూబ్ సేకరణి ఉపయోగించబడును.
* గొట్టాల ద్వారా నీరు ప్రసరణ వల్ల వేడెక్కును.
సేకరణి యూనిట్ నుండి స్టోరేజ్ ట్యాంక్ వరకు ఇన్సులేటెడ్
గొట్టాల ద్వారా నీరు సరఫరా జరుగును.
* Collector నుండి స్టోరేజ్ ట్యాంక్ వరకు వేడినీటి ప్రవాహం
రెండు రకాలుగా జరుగును.
* థర్మోసైఫన్ ద్వారా, పంపుల ద్వారా సహజ
ప్రసరణం ద్వారా ప్రవహిస్తుంది.
* బలవంతపు ప్రసరణ ద్వారా, పంపుల ద్వారా ఒక చిన్న
పంపు అవసరం ఉంటుంది.
(a) సహజ ప్రసరణ నీటి తాపకం :- (Natural circulation water heater)



* సహజ ప్రసరణ వ్యవస్థ ఎటువంటి పంపులు ఉపయోగించదు.
* ఈ సందర్భంలో సేకరణి ఇంటి పైకప్పు పైన నీటి ట్యాంకు
యొక్క దిగువ భాగంలో అమర్చబడుతుంది.
ఇన్సులేటెడ్ గొట్టాల ద్వారా చల్లని నీరు ప్రవహిస్తుంది.
* ఈ పద్ధతిలో ఉష్ణ ప్రసరణ సహజ సంవహనం ద్వారా
జరుగుతుంది.

* ఈ పద్ధతిలో ఉష్ణ ప్రసారం సంవహనం ద్వారా జరుగుతుంది.
* గ్రాహకం ద్వారా వేడిగా చేయబడిన నీరు సాంద్రత తగ్గడం వలన పైకి ప్రవహిస్తూ వేడి పైపుల ద్వారా storage tank లోకి చేరుతుంది.

* చల్లని నీరు సాంద్రత ఎక్కువగా ఉండుట వలన tank నుండి గ్రాహకానికి తిరిగి చేరుతుంది.
* సాంద్రతలోని ఈ వ్యత్యాసం వలన వేడి, చల్లని నీటి ఉష్ణ సంవహన ప్రవాహం ద్వారా collector నుండి storage tank కు నిరంతరంగా ప్రవహిస్తుంది.

(b) Forced circulation water heating :-



* బలవంతపు పద్ధతిలో ప్రసరణంలో నీరు పంపు ద్వారా ప్రసరించబడి ఉంటుంది.
* ఈ సందర్భంలో collecter నుండి నీటి ప్రసరణకు పంపు అవసరమవుతుంది.
* Collecter ను అధిక సంఖ్యలో పైకప్పులో ఏర్పాటు చేయడం వలన అధిక ఉష్ణోగ్రతలను పొందవచ్చు.
* నీటి tank ను అధిక ఎత్తులో ఉంచవలసిన అవసరం లేదు. ఏ స్థానంలోనైనా ఉంచవచ్చును.
* ఉష్ణ నష్టం లేకుండా చేయుటకు నిల్వట్యాంకు ను ఉష్ణబంధక పదార్థంతో కప్పి ఉంచుతారు.
* ఈ రకం పరికరాలు చేపల ఉత్పత్తి లో (Fish production) ఉప

Solar Dissalinater :— Desalinator



Simple

దీనిలో చూపినట్లు దీనిలో లోపలి భాగంలో నల్లని రంగు పూయబడిన ఒక పెట్టె ఉప్పు నీటితో నింపి ఉంటుంది. దీని లోతు 5–10 cm ఉంటుంది. దీని పై భాగంలో వాలుగా ఉండే పారదర్శక పలకలు కప్పబడి ఉంటాయి. సౌరశక్తి వాటి లోపలి భాగాన ఉష్ణం పెరిగినప్పుడు దీని నల్లని రంగు చే గ్రహించబడి ఉప్పు నీరు వేడెక్కుతుంది. బాష్పీభవనం చెందిన నీరు గాజు పలకల లోపలి తలం మీద బిందువులుగా కేంద్రీకరించబడి నీరుగా మారుతుంది. ఈ నీరు వాలు తలం మీదుగా జారి దిగువ గల కాలువ ద్వారా వెలుపలికి వస్తుంది.

Solar Dryer :— Drier



Solar drier దీనిలో చూపినట్లు ఉంటుంది. దీనికి పారదర్శక పలక చే ఆవరించబడిన కేబినెట్ గా ఉంటుంది. Dry చేయవలసిన పదార్థాలను ఈ tray లలో ఉంచుతారు. సౌర వికిరణం పారదర్శక పలక ద్వారా లోనికి ప్రవేశించి tray ల లోని పదార్థం చే గ్రహించబడుతుంది. దీని వలన పదార్థ ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఈ పరికరంలో గాలి ఉష్ణోగ్రత 50–80°C కు పెరుగుతుంది. పరికరంలో క్రింది వైపు ఉన్న రంధ్రాల ద్వారా చల్లని గాలి నిరంతరాయంగా ప్రవేశించి పదార్థంలోని తేమ తొలగించబడును

M Solar thermal power generations (సౌర ఉష్ణ శక్తి ఆధారంగా విద్యుత్ ఉత్పత్తి చేయుట)

M2

సౌర ఉష్ణ శక్తిని ఉపయోగించి అమ్మోనియా వంటి రసాయనాలను విడదీయవచ్చు. సౌర కాంతిని గ్రహించి ఉష్ణాన్ని ఉత్పత్తి చేసి అమ్మోనియా విఘటనం వల్ల నైట్రోజన్, హైడ్రోజన్‌లుగా విడిపోతుంది. ఈ చర్య జరిగేటప్పుడు గ్రహించిన ఉష్ణం 46kJ/m at NH_3 సౌర శక్తి రూపంలో లభిస్తుంది. ఈ నైట్రోజన్, హైడ్రోజన్ వాయువులను central plent కు సరఫరా చేయబడుతుంది.

~~సౌర ఉష్ణ శక్తి~~

వేరువేరు సంశ్లేషణలో ఉత్ప్రేరకం సహాయంతో సంయోగం N_2H_2 లు చెందుతాయి. ఈ చర్యలో విడుదలైన ఉష్ణం ఉపయోగించుకొని ఉత్పత్తి Altarnatur సహాయంతో విద్యుత్ శక్తిగా మార్చబడుతుంది. సంశ్లేషణలో N_2, H_2 లను తిరిగి భూగర్భ నిల్వ నుంచి పంపించడం ద్వారా అమ్మోనియాగా మారుస్తారు. సంశ్లేషణలో ఏర్పడిన ఉత్పన్నాల అమ్మోనియాను ద్రవీకరించి, కండెన్సర్ ద్వారా పంపిస్తారు. వాయువులను తిరిగి N_2, H_2 రూపంలో తిరిగి సంశ్లేషణకు తీసుకువస్తారు.



Unit - II

SOLAR THERMAL COLLECTORS

Flate Plate Collector - సమతల పలక గ్రాహకం

Solar Thermal Systems -

Principle : సూత్రం : సౌర వికిరణాన్ని వేడిగా మార్చే సూత్రం :

సూర్యుని నుండి వచ్చే విద్యుదయస్కాంత తరంగాలు ఒక వస్తువును తాకినప్పుడు, అవి ఆ అణువులను ఉత్తేజితం చేస్తాయి. వస్తువులు వాటిని లోపల దానికి కారణమవుతుంది. ఈ పరమాణువుల కదలికే వేడి.

Thermal Radiation - ధర్మల్ రేడియేషన్ :

మనం సూర్యుని నుండి వేడిని పొందుతామని అందరికి తెలుసు. కొంచెం మరింత స్పష్టంగా మాధ్యమ ప్రమేయం లేకుండా దాని ఉష్ణోగ్రత కారణంగా శరీరం నుండి ఉష్ణ బదిలీ ప్రక్రియను రేడియేషన్ అంటారు. రేడియేషన్ ద్వారా వేడిని ప్రసారం చేయడంలో ~~చే~~ వికిరణాన్ని విద్యుదయస్కాంత తరంగాల ద్వారా రవాణా చేయబడుతుంది. ఎందుకంటే ఈ తరంగాలు శూన్యం ద్వారా కూడా

Scanned with OKEN Scanner

ప్రయాణించగలవు. ~~ధ్రువిత కమ్యూనికేషన్ అనేది చెప్పిన సమాచారాన్ని~~ ఒక స్థలం నుండి ఉత్పత్తి కాంతి తరంగాల ద్వారా జరిగే కమ్యూనికేషన్ ను ధ్రువిత కమ్యూనికేషన్ అంటారు.

<u>ధ్రువిత కమ్యూనికేషన్ లక్షణాలు</u>

1. ఇది కాంతి వేగంతో డేటాని (సమాచారాన్ని) ప్రయాణిస్తుంది. (మొత్తం (సమాచారాన్ని))
2. ఇది కాంతి వలె ఎక్కువ దూరాలకు ప్రయాణిస్తుంది
3. ఇది కాంతి వలె పరావర్తనం, వక్రీభవనం మరియు సంపూర్ణ అంతర్గత పరావర్తనాలను (Total Internal reflection)
4. ఇది వేగంగా చౌకగా, సమాచారాన్ని పంపిస్తుంది.

Types of Thermal Collectors: సోలార్ థర్మల్ కలెక్టర్ల యొక్క రకాలు:

సోలార్ థర్మల్ సిస్టమ్‌లను ప్యానెల్స్ కలెక్టర్లు అంటారు. సాధారణంగా ఇవి పైకప్పుపై అమర్చబడి ఉంటాయి. ఒక సోలార్ కలెక్టర్ సూర్యుని నుండి రేడియేషన్ శక్తిని గ్రహించడం ద్వారా వేడిగా మారుస్తుంది.

సౌరశక్తి మెరుస్తున్న గాజు పొర ద్వారా ప్రయాణిస్తుంది. లోపల అంతర్లీన పదార్థం ద్వారా గ్రహించబడుతుంది. సౌరశక్తి, అంతర్లీన పదార్థంలోని అణువులను ఉత్తేజపరుస్తుంది. ఫలితంగా వేడి వెల్లడుతుంది. గ్లాస్ యొక్క పొర, వేడిని బయటకు పోకుండా నిరోధిస్తుంది. తద్వారా వేడిని సమర్థవంతంగా సంగ్రహిస్తుంది.

సోలార్ కలెక్టర్లు ఏకాగ్రత లేనివి లేదా ఏకాగ్రత ఉన్నవి కావచ్చును. వాటి మధ్య వ్యత్యాసం ఏమిటంటే ఏకాగ్రత కలెక్టర్లు శోషకం (absorber) కంటే పెద్ద ఇంటర్‌సెప్టర్ (Interceptar) కలిగి ఉంటాయి. అయితే ఏకాగ్రత లేని కలెక్టర్ల వాటిని లేని

రెండు మార్గాలలో కలిగి ఉంటాయి. హాట్ - స్టోరేజ్ మరియు ఖాళీ చేయబడిన ట్యూబ్ సోలార్ కలెక్టర్లు స్పేస్ హీటింగ్, వేడి నీరు లేదా శీతలీకరణ వంటి గృహ అవసరాల కోసం ఉపయోగించబడతాయి.

సోలార్ కలెక్టర్లు రెండు రకాలు

1. కేంద్రీకృతం కాని సోలార్ కలెక్టర్లు (Non-concentrating Solar Collectors)
2. సాంద్రీకరణ సోలార్ కలెక్టర్లు (Concentrating Solar collectors)

సోలార్ కలెక్టర్లు

- కేంద్రీకృతం కాని కలెక్టర్లు
  - ఫ్లాట్ ప్లేట్ collector
  - ఖాళీ చేయబడిన ట్యూబ్ కలెక్టరు (ETC)
- కలెక్టర్లను కేంద్రీకరించడం
  - CPC
  - పారాబొలిక్ డిష్
  - తొట్టి బొట్టి (తృణ)
  - టవర్ పవర్

కేంద్రీకృతం కాని సోలార్ కలెక్టర్లు - Non concentrating Solar Collectors):

ఇవి రెండు రకాలు

1. ఫ్లాట్ ప్లేట్ సోలార్ కలెక్టర్లు — Flate Plate Solar collectors
2. ఎవక్యూటెడ్ ట్యూబ్ సోలార్ కలెక్టర్లు — Evacuted tube Solar collectors

1. Flat Plate collectors - ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్లు:-

ఫ్లాట్ ప్లేట్ సోలార్ కలెక్టరు అనేది చదునైన ఉపరితలంపై సౌరశక్తిని సేకరించే పరికరం. ఇది శోషణం (absorber), ఒక పారదర్శక కవర్, ఇన్సులేషన్ మరియు ద్రవం ప్రవహించే పైపులు కలిగి ఉంటుంది. సూర్య రశ్మి నేరుగా పారదర్శక కవరింగ్ గుండా వెళుతుంది. మరియు శోషక ప్లేట్ అని పిలువబడే ఒక భాగాన్ని తాకుతుంది. ఇది సౌరశక్తిని గ్రహించడానికి మరియు దానిని వేడిగా మార్చడానికి రూపొందించబడిన ప్రాంతాన్ని కలిగి ఉంటుంది. ఈ ఉత్పత్తి చేయబడిన వేడి ప్లేట్ లోని చిన్న పైపులలో ఉండే "బదిలీ ద్రవం" (antifreeze or portable

water) ని బయటికి చేయడం జరుగుతుంది. ఉన్న పై ప్లేట్ నుండి గ్రహించిన వేడి నీరు నిల్వ ట్యాంకు లోనికి ప్రవహిస్తుంది.

సాంకేతికత యొక్క ప్రధాన ఉపయోగం వేడినీటి కోసం డిమాండ్ ఉన్న నివాస భవనాల్లో ఉంటుంది. ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్ల యొక్క వాణిజ్య అనువర్తనం సాధారణంగా కార్ వాష్‌లు, లాండ్రీ మాట్ లలో) కనిపిస్తుంది



Flat Plate collector in Solar water heater – working

ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్ :

- పరిసర ఉష్ణోగ్రత కంటే 60-80°C ఉష్ణోగ్రతను సులభంగా సాధించవచ్చును. డిఫ్యూజ్ రేడియేషన్ రెండింటిని ఉపయోగిస్తుంది.
- ట్రాకింగ్ అవసరం లేదు.
- తక్కువ నిర్వహణ అవసరం
- సామర్థ్యం: 80°C వద్ద 45%
- అప్లికేషన్లు: ఎయిర్ హీటింగ్, వాటర్ హీటింగ్ ఇండస్ట్రియల్ ప్రాసెస్ హీటింగ్, స్పేస్ ఎయిర్ కండిషనింగ్

ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్లు రెండు రకాలు

a) గ్లేజ్డ్ ఫ్లాట్ ప్లేట్ సోలార్ కలెక్టరు
Un Glazed Flat Plate Solar Collector

b) మెరుస్తున్న ఫ్లాట్ ప్లేట్ సోలార్ కలెక్టర్లు
Glazed Flat Plate solar collectors

(a) గ్లేజ్డ్ కాని ఫ్లాట్ ప్లేట్ సోలార్ కలెక్టర్లు:-

గ్లేజ్డ్ కాని ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్లు సాధారణంగా బ్లాక్ పాలిమర్ తో తయారుచేయబడతాయి. ఇవి సాధారణంగా ఎంపిక పూత కలిగి ఉండవు. మరియు వెనుక భాగంలో ఫ్రేమ్ మరియు ఇన్సులేషన్ను కలిగి ఉండవు. అవి

సాధారణంగా పైకప్పుపై కోణం చెక్క మీద వేయబడతాయి. ఇవి తక్కువ ధర కలిగిన కలెక్టర్లు సూర్యుని నుండి శక్తిని సంగ్రహం చేయగలిగి ఉంటాయి. అయితే ఇవి వేడి ఉష్ణోగ్రతల అధికంగా పెరుగుతాయి అనేది ప్రశ్నార్థకంగా వస్తుంది.

అధిక ఉష్ణోగ్రతల వద్ద (స్పేస్ హీటింగ్ షిప్ వారములలో మేకప్ వాటర్ ప్రోసెస్ హీటింగ్ అప్లికేషన్లు మొదలైనవి) వినియోగించేవారికి అవసరమయ్యే అప్లికేషన్ల కోసం గ్లేజ్డ్ కలెక్టర్లు ఉపయోగించబడతాయి.

శీతాకాలంలో కలెక్టర్లు యొక్క అధిక ఉష్ణనష్టాల కారణంగా వీటిని సాధారణంగా వేసవి కాలంలో మాత్రమే ఉపయోగిస్తారు.



Unglazed Flat Plate Collector



System schematic for unglazed flat plate solar collector

b) గ్లేజ్డ్ ఫ్లాట్ ప్లేట్ సోలార్ కలెక్టర్లు

మెరుస్తున్న ప్లేట్ ప్లేట్ కలెక్టర్లలో, ఒకే ప్లేట్ ప్లేట్ అబ్జార్బర్ (Absorber) గాజు యొక్క సింగిల్ లేదా డబుల్ లేయర్ మరియు వెనుక భాగంలో ఒక ఇన్సులేషన్ ప్యానెల్ మధ్య ప్రదేశంలో స్థిరంగా ఉంటుంది. గ్లేజింగ్ కారణంగా సూర్యకాంతి చాలా వరకు బయటకు రాకుండా నిరోధించబడుతుంది. కలెక్టర్లు సాధారణంగా అధిక ఉష్ణోగ్రతల అనువర్తనాల్లో ఉపయోగించబడతాయి (ఉదా: గృహ వేడి నీరు, స్పేస్ హీటింగ్, సంవత్సరం పొడవునా ఇండోర్ పూల్స్ మరియు ప్రాసెస్ హీటింగ్ అప్లికేషన్లలో ఉప యోగిస్తారు)



Schematic diagram of Glazed Flat Plate Solar Collector

గ్లేజ్ మరియు గ్లేజ్ లేని ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్ల మధ్య భేదాలు :

unglazed Flat Plate collector	Glazed Flat Plate collector
1. తక్కువ ధర	1. అధిక ఖర్చు ధర
2. తక్కువ బరువు	2. అధిక బరువు
3. గ్లేజ్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలను ఉత్పత్తి చేస్తుంది	3. గ్లేజ్ లేని కలెక్టర్ల కంటే అధిక ఉష్ణోగ్రతలను ఉత్పత్తి చేస్తుంది

2. Evacuated tube Solar Collectors -
తరలింపు ట్యూబ్ సోలార్ కలెక్టర్లు

తరలింపు (ఎవాక్యుయేటెడ్) ట్యూబ్ సోలార్ కలెక్టర్లు డబుల్ గ్లాస్ వాక్యూమ్ ట్యూబ్‌లో సెలెక్టివ్ కోటింగ్‌తో కూడిన అబ్జార్బర్‌ను కలిగి ఉంటాయి.

ఇవి సూర్యుని నుండి శక్తిని సంగ్రహించడంలో మెరుగ్గా ఉంటాయి. ఇవి పర్యావరణానికి, వాటి ఉష్ణనష్టాలు చాలా తక్కువ.

ఉష్ణబదిలీ ద్రవం శీతకం నుండి నేరుగా U-ట్యూబ్ లేదా ట్యూబ్-in-ట్యూబ్ సిస్టమ్‌లోకి ప్రవేశిస్తుంది వేడిచేసిన అబ్జార్బర్‌తో సంబంధంలో ఉష్ణబదిలీ ద్రవం ఆవిరి అవుతుంది. ట్యూబ్ పై భాగంలో వేడి ఆవిరి వస్తుంది. ఆవిరి ఘనీభవించినప్పుడు, అది గురుత్వాకర్షణ ద్వారా శీతకానికి తిరిగి వస్తుంది.

వీని జీవితకాలం 25సం॥లు కలిగి ఉండటం వల్ల సాంకేతికతను నమ్మవచ్చును. గొట్టాల వెలుపల చుట్టూ ఉన్న వాక్యూమ్

ఉష్ణ నష్ట ప్రమాణాన్ని చాలా బాగా తగ్గిస్తుంది.
కాబట్టి దీని దక్షత ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్ల కంటే ఎక్కువగా ఉంటుంది.

Concentrating Collectors – కలెక్టర్లను కేంద్రీకరించటం:

సాపేక్షంగా చిన్న ప్రాంతం పై ప్రత్యక్ష సౌర వికిరణం యొక్క పెద్ద ప్రాంతాన్ని కేంద్రీకరించే కలెక్టర్లు అంటారు

వివిధ రకాల కేంద్రీకృత కలెక్టర్లు

1. కాంపౌండ్ పారాబొలిక్ కాన్సంట్రేటర్ (CPC) కలెక్టర్లు
2. పారాబొలిక్ డిష్ కలెక్టర్లు
3. పారాబొలిక్ ట్రఫ్ కలెక్టర్లు
4. సోలార్ టవర్ కలెక్టర్లు

1. కాంపౌండ్ పారాబొలిక్ కాన్సంట్రేటర్ కలెక్టర్లు

పారాబొలా షేప్ లో ఉంచబడిన ముదురు పెయింట్ చేసిన ప్లేట్ పై పారాబొలిక్ మిర్రర్ సూర్యరశ్మిని కేంద్రీకరిస్తుంది.
ప్రతిబింబించే ఉపరితలాన్ని కలిగించే

ముందు గాజు మరియు పైభు చుట్టూ ఉన్న స్తూపాకార గొట్టం ద్వారా ఇన్సులేషన్ అందించబడుతుంది. ఇది వాటి మధ్య వాక్యూమ్ ఇన్సులేషన్‌ను అనుమతిస్తుంది. ఫైఫింగ్ పదార్థాల ద్వారా ఉష్ణోగ్రత ఎగువ పరిమితి వర్ధించబడుతుంది.

Fig 2.13, 2.14

2. పారాబోలిక్ డిష్ కలెక్టర్లు:

పారాబోలిక్ కలెక్టర్‌లో కొన్ని dishes లను ఉపయోగించుకోవచ్చును. మరియు అవి ఒకే కేంద్ర బిందువు (focal point) వద్ద సౌర శక్తిని కేంద్రీకరించగలవు. ఇతర కలెక్టర్లు మాదిరిగానే, ఇది ప్రధానంగా సౌర విద్యుత్ ప్లాంట్లలో మరియు పరిశ్రమలకు కూడా ఉపయోగపడుతుంది. భూమి యొక్క ఉపరితలంపై తాకిన దాదాపు మొత్తం సౌర వికిరణాన్ని సేకరించడానికి వీలు కల్పించే విధంగా డిష్ డిజైన్ చేయబడుతుంది. డిష్ ఆకారంలో స్వల్ప లోపాల కారణంగా

Scanned with OKEN Scanner

చాలా సామర్థ్యవంతాలు వస్తాయి. పాలారబు పరిస్థితులు కొరగాంగా వస్తాయి తక్కువగా ఉంటాయి.

Fig 2.15

3. పారాబోలిక్ ట్రఫ్ కలెక్టర్లు

సోలార్ కలెక్టరు యొక్క పద్ధతి రకం ప్రధానంగా పార విద్యుత్ ప్లాంట్లలో ఉపయోగించబడుతుంది. ఫోకల్ పాయింట్ (focal point) లో ఉంచబడిన ఇన్సులేటెడ్ ట్యూబ్ లేదా హీట్ పైప్ పై సూర్యరశ్మిని కేంద్రీకరించడానికి ట్రఫ్ ఆకార పు పారబోలిక్ అద్దకొరను ఉపయోగిస్తారు. తద్వారా ఉత్పత్తి చేయబడిన వేడి పవర్ స్టేషన్ లోని బాయిలర్ లకు బదిలీ చేయబడుతుంది.

Fig 2.17, 2.18

4. సోలార్ టవర్ :

సోలార్ పవర్ టవర్ అనేది హీలియోస్టాట్స్ అని పిలువబడే అద్దాలను ట్రాక్ చేయడం ద్వారా కంచే వేయబడిన పెద్ద టవర్. సూర్యరశ్మిని ట్రాక్

చేయడానికి, దానిని సేకరించి, టవర్ పై భాగంలో ఉన్న రిసీవర్ కు బదిలీ చేయడానికి వారు తమను తాము సమలేఖనం (allign) చేసుకుంటారు. అందుకున్న వేడిని, దిగువన ఉన్న పవర్ స్టేషన్ కు బదిలీ చేయబడుతుంది.

పవర్ టవర్ సాంప్రదాయ సౌర ఘటాలను వ్యతిరేకంగా సాపేక్షంగా చవకైన అద్దాలతో చాలా పెద్ద ప్రాంతాన్ని కవర్ చేయడానికి ఉపయోగపడుతుంది.

పవర్ టవర్ కు సన్నని వాతావరణ పరిస్థితులు అవసరం కాబట్టి సామర్థ్యం సమర్థ్యంగా ఉంటుంది. కాని ఆకాశం మేఘావృతమై ఉన్నప్పుడు సౌర ఘటాలు చాలా తక్కువ శక్తిని ఉత్పత్తి చేస్తాయి.

Fig. 2.19

Differences between Flat Plate collectors and Concentrating collectors

	ఫ్లాట్ ప్లేట్ కలెక్టరు	ఏకాగ్రత కలెక్టర్లు
1.	శోషక ప్రాంతం పెద్దది	శోషక ప్రాంతం చిన్నది
2.	ఏకాగ్రత నిష్పత్తి 1	ఏకాగ్రత నిష్పత్తి ఎక్కువగా ఉంటుంది
3.	కిరణ మరియు డిఫ్యూజ్ రేడియేషన్ రెండింటిని ఉపయోగిస్తుంది	ఇది ప్రధానంగా బీమ్ రేడియేషన్ను ఉపయోగిస్తుంది.
4	ఇది తక్కువ ఉష్ణోగ్రతకు పరిమితం చేయబడిన అప్లికేషన్కు నీటి ప్రదేశాలకు అనుకూలంగా ఉంటుంది	ఇది విద్యుత్ ఉత్పత్తి వంటి అధిక ఉష్ణోగ్రత అప్లికేషన్ ఎక్కువ ఉన్న చోట అనుకూలంగా ఉంటుంది
5	ఇది తక్కువ ఉష్ణోగ్రతకు మాత్రమే చేరు(కో) గలదు	ఇది అధిక ఉష్ణోగ్రత పంపిణీ చేయగలవచ్చును
6	చౌకైన సులభం	ఇవి ఖరీదైన క్లిష్టతరం
7	ఇది తక్కువ ఇన్సులేషన్ తీవ్రతను కలిగి ఉంటుంది. తక్కువ నిర్వహణ అవసరం	ఇది అధిక ఇన్సులేషన్ తీవ్రతను కలిగి ఉంటుంది.
8	ఇది సాధారణంగా తక్కువ ధర	ఇది ఖర్చుతో కూడుకున్నది

Solar Thermal Power Plant – సోలార్ థర్మల్ పవర్ ప్లాంట్లు :-

సౌర ఉష్ణ విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థలు సూర్యరశ్మిని సేకరించడానికి అద్దాలను ఉపయోగిస్తారు. మరియు శక్తిని ఉత్పత్తి చేయడానికి టర్బైన్లను నడపడానికి. సౌర వేడి ద్వారా ఆవిరిని ఉత్పత్తి చేస్తారు. ఈ వ్యవస్థ(x) టర్బైన్లను తిప్పడం ద్వారా శక్తిని ఉత్పత్తి చేస్తుంది. థర్మల్ మరియు [(x) అణు విద్యుత్ ప్లాంట్లు కూడా] అందువలన పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి అనుకూలంగా ఉంటాయి.

సౌర ఉష్ణ వ్యవస్థలు రెండు రకాలు

Passive – నిష్క్రియాత్మకం :- నిష్క్రియాత్మక వ్యవస్థకు పరికరాలు అవసరం లేదు.

Ex: థర్మల్ చిమ్నీలు

Active – యాక్టివ్ :-

యాక్టివ్ వ్యవస్థకు సౌర వికిరణాన్ని గ్రహించి సేకరించడానికి నిల్వ చేయడానికి కొంత మార్గం అవసరం.

Ex: సౌర థర్మల్ పవర్ ప్లాంట్లు.

<u>సౌర థర్మల్ పవర్ ప్లాంట్ యొక్క ప్రాథమిక పని సూత్రం:-</u>

– అద్దాలు సూర్యరశ్మిని ప్రతిబింబిస్తాయి

Scanned with OKEN Scanner



ఈ అద్దాలు సూర్య రశ్మిని ప్రతిబింబిస్తాయి మరియు కేంద్రీకరిస్తాయి. దీనివల్ల ఆ సౌరశక్తిని సేకరించి ఉష్ణశక్తిగా మారుస్తాయి. ఈ ఉష్ణశక్తి నుండి విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి జనరేటర్‌ను ఉపయోగించవచ్చును.

సోలార్ థర్మల్ పవర్ ప్లాంట్లు రకాలు

1. పారా బోలిక్ ట్రఫ్ సిస్టమ్
2. సౌర విద్యుత్ టవర్ వ్యవస్థ
3. సోలార్ డిష్ సిస్టమ్
4. కాంపాక్ట్ లీనియర్ ఫ్రెనెల్ రిఫ్లెక్టర్ సిస్టమ్



పారా బాలిక్ ట్రఫ్ సిస్టమ్



సోలార్ పవర్ టవర్ సిస్టమ్స్

సోలార్ డిష్ సిస్టమ్

సోలార్ పవర్ టవర్ సిస్టమ్ :

పవర్ టవర్లను 'సెంట్రల్ టవర్ పవర్ ప్లాంట్లు లేదా హీలియోస్టాట్ పవర్ ప్లాంట్లు అని కూడా పిలుస్తారు. ఈ డిజైన్లు దాదాపు రెండు చదరపు మైళ్ల క్షేత్రాలలో వేలాది ట్రాకింగ్ యంత్రాలతో (హీలియోస్టాట్లు అని పిలుస్తారు) సూర్యుని ఉష్ణశక్తిని సంగ్రహించి కేంద్రీకరిస్తాయి. హీలియోస్టాట్ ఫీల్డ్ మధ్యలో ఒక టవర్ ఉంటుంది. హీలియోస్టాట్లు, టవర్ పైన ఉన్న రిసీవర్ పై కేంద్రీకృతమైన సూర్యరశ్మిని కేంద్రీకరిస్తాయి. రిసీవర్ లో సాంద్రీకృత సూర్యకాంతి కరిగిన ఉప్పును 1,000°F (538°C) కి వేడి చేస్తుంది. వేడి చేసిన కరిగిన ఉప్పు అప్పుడు ప్రవహిస్తుంది: థర్మల్ స్టోరేజ్ ట్యాంక్ లోకి అది నిల్వ చేయబడుతుంది. ఇది 98% ఉష్ణసామర్థ్యాన్ని కలిగి ఉంటుంది మరియు ఆవిరి జనరేటర్కు పంపబడుతుంది. ఈ ఆవిరి, విద్యుత్తును ఉత్పత్తి చేయటానికి టర్బైన్ను నడుపుతుంది.

సోలార్ డిష్ సిస్టమ్ :-

సిస్టమ్ స్టాండ్-అలోన్ పారాబొలిక్ రిఫ్లెక్టర్లను కలిగి ఉంటాయి. ఇది రిఫ్లెక్టర్ యొక్క ఫోకల్

పాయింట్ వద్ద ఉన్న రిసీవర్ పై కాంతిని కేంద్రీకరిస్తుంది. రిసీవరులోని ఉష్ణోగ్రతం 250-700°C (523-973 K లేదా 482-1292 F)కి వేడి చేయబడుతుంది. దాన్ని ఉత్పత్తి చేయడానికి స్టిర్లింగ్ ఇంజను ద్వారా ఉపయోగించబడుతుంది. ఈ వ్యవస్థలు ఉన్న సౌర సాంకేతికతలలో అత్యధిక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఇవి సౌర విద్యుత్ సామర్థ్యాన్ని 31-32% వరకు అందిస్తాయి.

సోలార్ థర్మల్ ఎనర్జీ యొక్క ప్రయోజనాలు:

1. ఇంధన ధర లేదు
2. ఇది 24/7 శక్తి
3. ప్రస్తుతం ఉన్న పారిశ్రామిక స్థావరాన్ని ఉపయోగించి కాలుష్యం మరియు గ్లోబల్ వార్మింగ్ ఎఫెక్ట్లు లేవు.

సోలార్ థర్మల్ ఎనర్జీ యొక్క ప్రతికూలతలు

1. అధిక ధర
2. ఫ్యూచర్ టెక్నాలజీ CSP వాడుకలో లేకుండా చేసే అధిక సంభావ్యతను కలిగి ఉంది.
3. పర్యావరణ మరియు ~~సాంకేతిక~~ సాంకేతిక లోప సమస్యలు

Solar Cookers - సోలార్ కుక్కర్లు

సోలార్ కుక్కర్ అనేది ఆహారాన్ని వేడి చేయడానికి మరియు వండడానికి సౌరశక్తిని ఉపయోగించే పరికరం. సోలార్ కుక్కర్ ప్రధానంగా నిలుపుదల, శోషణ మరియు ఏకాగ్రత వంటి సూత్రాలపై పని చేస్తుంది.

సోలార్ కుక్కర్ల రకాలు:

1. బాక్స్ రకం సోలార్ కుక్కర్లు (గృహ అవసరాలకోసం)
2. సాంద్రీకరణ రకం సోలార్ కుక్కర్లు (Concentrator type Solar Cookers లే Scheffler's model)

Box type Solar Cookers - బాక్స్ రకం సోలార్ కుక్కర్లు:

ఇది హాట్ బాక్స్ లాంటిది, ఇందులో ఆహారాన్ని వండుకోవచ్చు. ఇది గృహాల కోసం సాధారణంగా ఉపయోగించే మోడల్.



బాక్స్ రకం సోలార్ కుక్కర్ లోని ముఖ్యమైన భాగాలు

- ఔటర్ బాక్స్: సోలార్ కుక్కర్ యొక్క బయటి పెట్టె సాధారణంగా G.I (జి) అల్యూమినియం షీట్ లతో తయారు చేయబడుతుంది.
- లోపలి వంటపెట్టె (ట్రే): ఇది అల్యూమినియం షీట్ లతో తయారు చేయబడుతుంది. లోపలి వంటపెట్టె, బయట పెట్టె కంటే చిన్నది. సూర్యకాంతిని సులభంగా గ్రహించి, వంట పాత్రలకు వేడిని బదిలీ చేయడానికి దీనిపై నలుపు రంగు పూత పూయబడి ఉంటుంది.
- గ్లాసు మూత: ఈ బయట గ్లాసు మూత లోపలిపెట్టె పైదా ట్రేను కవర్ చేస్తుంది. ఈ కవర్ కొద్దిగా లోపలిపెట్టె కంటే పెద్దది. రెండు గ్లాసు షీట్లు అల్యూమినియం ఫ్రేమ్ లో అంతరంతో అమర్చబడి ఉంటాయి. రెండు గ్లాసుల మధ్య 2 సెం.మీ అంతరం కలిగి ఉంటుంది. ఈ స్థలంలో ఇన్సులేటర్ మరియు నిరోధించే గాలి ఉంటుంది. ఫ్రేమ్ అంచుల వద్ద వేడి జారకుండా ఉండటానికి రబ్బరు పట్టీని అతికించుతారు.

థర్మల్ ఇన్సులేటర్:

కుక్కర్ నుండి వేడి నష్టాలను తగ్గించడానికి పై దిగువన పెట్టె బయటవైపు మరియు లోపలి ప్రైమర్లు బాడీని గాజు, ఉన్ని వంటి ఇన్సులేటింగ్ మెటీరియల్ లో ప్యాక్ చేస్తారు.

అద్దం: సోలార్ కుక్కర్ లో అద్దం, శోషించే ప్రదేశంలో వేడి శోషణ ఇన్పుట్ ను పెంచడానికి ఉపయోగించబడుతుంది మరియు పెట్టె యొక్క ప్రధాన కవర్ లోపలి భాగంలో స్థిరంగా ఉంటుంది. అద్దం యొక్క పడిన సూర్య కిరణాలు, దాని నుండి నేరుగా పరావర్తనం చెందుతాయి. డబుల్ గ్లాస్ మూత ద్వారా పెట్టెలోనికి ప్రవేశిస్తుంది. ఈ వేడి శోషణ నేరుగా పెట్టెలోకి ప్రవేశించే వేడి శోషణకు అదనంగా ఉంటుంది. ఇది కుక్కర్ లోపలి ఉష్ణోగ్రతను పెంచడం ద్వారా వంట ప్రక్రియను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది.

కంటైనర్లు: వంట కంటైనర్లు (పాత్రలు) సాధారణంగా అల్యూమినియం లేదా స్టెయిన్ లెస్ స్టీల్ తో తయారు చేస్తారు. ఈ పాత్రలు బయట

ఉపరితలంపై నల్లగా పెయింట్ చేయబడతాయి, తద్వారా అవి సౌర వికిరణాన్ని నేరుగా గ్రహిస్తుంది.

బాక్స్ రకం సోలార్ కుక్కర్ ను ఉపయోగించి ఆహారాన్ని వండే ప్రక్రియ:

- సోలార్ కుక్కర్ ను ఎండలో వెలుగు వచ్చే నీడ లేకుండా బహిరంగ ప్రదేశంలో ఉంచాలి. వంట పాత్రలలో లోడ్ చేయడానికి ముందు కుక్కర్ ను కనీసం 45 ని॥ పాటు ఎండలో ఉంచాలి. ఇది వంట కోసం కుక్కర్ ను సిద్ధంగా ఉంచుతుంది మరియు వంట సమయాన్ని తగ్గిస్తుంది.
- (ప్రతిబింబించే అద్దం సూర్యునికి ఎదురుగా ప్రతిబింబించే కిరణాలకు ఎదురుగా ఉండేలా కుక్కర్ ను సర్దుబాటు చేయాలి. కిరణాలు పారదర్శక గాజు మూత మీద పడతాయి.
- సోలార్ కుక్కర్ యొక్క గాజు మూత తెరిచి, దానిలో వంట పాత్రలను ఉంచి, మూతను గట్టిగా మూసి వేయాలి. కుక్కర్ లోపల వంట పాత్రలను ఉంచిన తరువాత మూత తెరవ కూడదు.

Scanned with OKEN Scanner

- ఆహారం ఉడికిన తర్వాత మూత పూర్తిగా తెరవాలి. ఆహారం వండిన తర్వాత వంట పాత్రలను తీసివేసేటప్పుడు పాత్రలు చాలా వేడిగా ఉండటం వల్ల సర్లను ఉపయోగించాలి.

సోలార్ కుక్కర్ యొక్క ఉపయోగాలు:

- సోలార్ కుక్కర్ అనేది కాలుష్యరహిత యంత్రం
- సోలార్ కుక్కర్ను ఉపయోగించడం ఆర్థికంగా ఉపయోగపడుతుంది. దీనికి ఇంధనానికి అవసరం.
- సోలార్ కుక్కర్ను వ్యాంపిత చేయడం. సులభం ప్రమాదం జరిగే అవకాశం ఉండదు.
- అన్నివంట కార్యక్రమాలు (వండటం, ఉడక బెట్టడం) వంటివి సోలార్ కుక్కర్ను ఉపయోగించి చేయవచ్చును.
- ఆహారాన్ని వండేటప్పుడు సోలార్ కుక్కర్లు పొగను ఉత్పత్తి చేయవు.

సోలార్ కుక్కర్ యొక్క ప్రతికూలతలు:

- సోలార్ కుక్కర్ను రాత్రి సమయాల్లో మరియు మేఘావృతమైన వాతావరణంలో ఉపయోగించలేము.

Scanned with OKEN Scanner

- ఆహారాన్ని వండడానికి ఎక్కువ సమయం పడుతుంది.
- సౌరశక్తి అన్ని సమయాలలో మరియు అన్ని ప్రదేశాలలో ఒకే విధంగా అందుబాటులో ఉండదు.
- సూర్యుని దిశను బట్టి సోలార్ కుక్కర్ యొక్క దిశను నిరంతరంగా మార్చుతూ ఉండాలి.

సోలార్ వేడి నీటి వ్యవస్థ - Solar hot Water System:

సౌర వేడి నీటి వ్యవస్థ నీటిని వేడి చేయడానికి సూర్యరశ్మిని ఉపయోగిస్తారు.

ఈ వ్యవస్థలో ఉపయోగించే భాగాలు

1. కలెక్టర్లు
2. నిల్వ ట్యాంకు
3. ఉష్ణ వినిమాయకం
4. కంట్రోలర్ సిస్టమ్
5. బ్యాకప్ హీటరు

Pg 47



కలెక్టర్లు : కలెక్టర్లు అనేక పరిమాణాలలో ఉంటాయి. ఇవి రెండు రకాలుగా ఉంటాయి

1. ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్లు
2. ఎవకేటెడ్ ట్యూబ్ కలెక్టర్లు

ఫ్లాట్ ప్లేట్ కలెక్టర్లు సాధారణంగా తక్కువ ఖర్చుతో ఉంటాయి కాని తక్కువ సూర్యరశ్మిని సంగ్రహించగలవు. మరియు చల్లని పరిస్థితులలో తక్కువ సామర్థ్యం కలిగి ఉంటాయి.

ఉష్ణ వినిమాయకం మరియు నిల్వ ట్యాంక్

కలెక్టర్లలో బదిలీ ద్రవం వేడెక్కిన తరువాత అది హీట్ ఎక్స్ఛేంజర్ అనిపిలవబడే పైపుల నెట్వర్క్ కి కదులుతుంది. ఇది వేడి నీటి కోసం నిల్వ ట్యాంక్ లోపల ఉంది. ఈ గొట్టాలు వేడి చేసిన బదిలీ ద్రవంతో నిండినప్పుడు, వేడి పైపుల నుండి నీటికి బదిలీ చేయబడుతుంది. ఇది ఇంట్లో ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్న వేడి నీటిని తయారు చేస్తుంది.

కంట్రోలర్ సిస్టమ్: చాలా సౌర వేడి వ్యవస్థలు నియంత్రణ వ్యవస్థను కలిగి ఉంటాయి. ఇది నిల్వ ట్యాంకులో నీరు చాలా వేడిగా ఉండదని నిర్ధారిస్తుంది. కంట్రోలర్ సిస్టమ్ బయట చాలా చల్లగా ఉన్నప్పుడు మరియు బదిలీ ద్రవం తగినంతగా వేడెక్కనప్పుడు చల్లని

నీటిని స్వేదనం ద్వారా నిర్ధారించవచ్చును.

~~బ్యాచ్ హీటర్లు:~~

~~సోలార్ వాటర్ హీటర్ లో సౌర శక్తిని సేకరించ డానికి కలెక్టర్లు మరియు వేడి నీటిని నిల్వ చేయడానికి ఇన్సులేటెడ్ స్టోరేజ్ ట్యాంకు~~

బ్యాచ్ హీటర్: ప్రతి సౌర వేడి నీటి వ్యవస్థ బ్యాచ్ సిస్టమ్ లో వస్తుంది. చాలా మేఘావృత రీజియన్లలో కూడా సౌర శక్తి నుండి వేడి చేసిన నీటిని ఉత్పత్తి చేస్తుంది. ఏడాది పొడవునా బ్యాచ్ హీటర్లు వేడినీటి వినియోగంలో దాదాపు 20 శాతం వరకు కలిగి ఉంటుంది.

సౌర వేడి నీటి వ్యవస్థ పనిచేయు విధానం:

సోలార్ వాటర్ హీటర్ లో సౌరశక్తిని సేకరించడానికి కలెక్టర్లు మరియు వేడి నీటిని నిల్వ చేయడానికి ఇన్సులేటెడ్ స్టోరేజ్ ట్యాంకు ఉంటాయి.

- ఫ్లాట్ ప్లేట్ నల్లని శోషక ప్యానెల్ పై సౌరశక్తి వేడిని శోషక ప్యానెల్ కింద ఉన్న రైసర్ పైపులకు బదిలీ చేస్తుంది.

Scanned with OKEN Scanner

- పై సర్క్ గుండా వేడి ఉన్న నీరు పైకి చేరుకుంటుంది. తరువాత నిల్వ ట్యాంకు కు పంపి చేయబడుతుంది.
- కలెక్టర్లలోని శోషక ప్యానెల్ ద్వారా అధిక సమర్థవంతమైన శోషణ చేయడం వల్ల మంచి ఎండ ఉన్న రోజులలో ~~ఉష్ణో~~ ఉష్ణోగ్రత దాదాపు 80°C (గరిష్టం) కి పెరుగుతుంది.
- సోలార్ కలెక్టర్లు, స్టోరేజ్ ట్యాంకు మరియు పైప్ లైన్లతో కూడిన మొత్తం వ్యవస్థను "సోలార్ హాట్ వాటర్ వ్యవస్థ" అంటారు

SWH సిస్టమ్ యొక్క ప్రయోజనాలు:

ఇంధన ఆదా: 100 లీ. సామర్థ్యం గల SWH గృహ ఉపయోగం కోసం ఎలక్ట్రిక్ గీజర్ను భర్తీ చేయగలదు. ఏటా 1500 యూనిట్ల విద్యుత్తును ఆదా చేస్తుంది.

ఉత్పాదన పై ఖర్చు: ఒక్కొక్కటి 100 లీ॥ సామర్థ్యం కలిగిన 1000 SWHs సమిష్టిగా 1MW గరిష్ట లోడ్ ఆదా కు దోహదం చేస్తుంది

పర్యావరణ ప్రయోజనాలు: 100 లీ॥ సామర్థ్యం గల SWH ఏటా 1.5 టన్నుల CO_2 ~~ఉత్~~ ఉద్గారాలను నిరోధించగలదు.

సోలార్ డ్రైయర్స్ - Solar dryers :

సోలార్ డ్రైయర్లు సౌరశక్తిని ఉపయోగించి పదార్థాలను ముఖ్యంగా ఆహారాన్ని ఆరబెట్టడానికి ఉపయోగించే పరికరం.

సోలార్ డ్రైయర్లు, గాలి సహజ ఉష్ణ ప్రసరణ ప్రక్రియ ద్వారా తేమా వ్యాప్తి, ఫంక్, చూర్ణ పరికరం మొదలైన బాష్ప మూలం ద్వారా ఎండబెట్టుట గదిలోకి ప్రవేశిస్తుంది. గది లోపల వెలుతున్నప్పుడు గాలి వేడెక్కుతుంది. తరువాత తేమను గ్రహించడం వల్ల పాక్షికంగా చల్లబడుతుంది. గదిలో ఉండే ఆహార ఉత్పత్తుల తేమ తో కూడిన గాలి పొగ గొట్టాను తేమా చిమ్నీ ద్వారా తొలగించబడుతుంది.

Fig:



సోలార్ డ్రైయర్స్ యొక్క ప్రాథమిక సూత్రాలు:

- కాంతిని వేడిగా మార్చడం: సోలార్ డ్రైయర్లో లోపలి భాగంలో ఉన్న ఏదైనా నలుపు, దాని ప్రభావాన్ని మెరుగుపరుస్తుంది. మరియు కాంతిని వేడిగా మారుస్తుంది.
- ట్రాపింగ్ హీట్: డ్రైయర్ వెలుపలి గాలినుండి డ్రైయర్ లోపలి గాలిని వేరు చేయడం ముఖ్యమైనది. ప్లాస్టిక్ బ్యాగ్ లేదా గ్లాస్ కవర్ వంటి స్పష్టమైన ఘన పదార్థాన్ని ఉపయోగించడం వల్ల కాంతి లోపలికి ప్రవేశించడానికి అనుమతిస్తుంది

కాంతిని గ్రహించి వేడిగా మార్చిన తరువాత ప్లాస్టిక్ బ్యాగ్ లేదా గాజు కవర్ లోపలి వేడిని బంధిస్తుంది.

వేడిని ఆహారానికి తరలించడం: సహజ ప్రసరణ ఆరబెట్టేది మరియు బలవంతంగా ఉన్న ప్రసరణ ఆరబెట్టేది రెండూ ఆహారానికి వేడి తరలించడానికి ఉపయోగించే పద్ధతులు

సోలార్ డ్రైయర్ ఉపయోగాలు:

సోలార్ డ్రైయర్లను అనేక గృహ అవసరాల కోసం ఉపయోగించవచ్చును. వీటిని వస్త్రాలు, కలప, పండ్లు మరియు ఆహార ప్రాసెసింగ్ కాగితం, ఫార్మాస్యూటికల్ మరియు వ్యవసాయ పరిశ్రమలలో ఉపయోగిస్తారు.

1. సోలార్ డ్రైయర్ పోషకాలు, రుచి, రంగు, వాసనను నిలుపుకోవడానికి, ఇన్ఫెక్షన్ ను నిరోధించడానికి మరియు వ్యవసాయ ఉత్పత్తులను సంరక్షించడానికి ఉపయోగిస్తారు.

2. ఆహారం డ్రైయర్లో ఉంచడం వల్ల దుమ్ము, కీటకాలు, పక్షులు మరియు జంతువుల నుండి రక్షించబడుతుంది.

3. అధిక ఉష్ణోగ్రత కీటకాల గుడ్లను నాశనం చేస్తుంది మరియు సూక్ష్మజీవుల ద్వారా చెడిపోవడం చాలా వేగంగా ఎండబెట్టడం ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

4. డ్రైయర్లు జల నిరోధకంగా ఉంటాయి. అందువల్ల వర్షపు ఋతువులో ఆహారాన్ని తరలించాల్సిన అవసరం లేదు.

5. సోలార్ డ్రైయర్లు ఎక్కువ కాలం మన్నుతాయి.

① సౌర స్వేదనం - Solar Distillation:

Fig 2.44

సౌర స్వేదనం అనేది లవణాలు లేదా ఇతర కలుషితాల నుండి మంచి నీటిని వేరు చేయడానికి సూర్యకాంతి నుండి శక్తిని ఉపయోగించే ప్రక్రియ. శుద్ధి చేయబడు నీరు, వేడిని గ్రహిస్తుంది. సాధారణంగా అధిక ఉష్ణోగ్రతలను చేరుకుంటుంది. వేడి వల్ల నీరు ఆవిరై, చల్లబడి, ఘనీభవించి, కలుషితాలను వదిలివేస్తుంది. సౌర నీటి డిస్టిల్లర్లు లేదా సోలార్ స్టిల్స్ సాధారణంగా పరిమిత మంచి నీరు ఉన్న మారుమూల ప్రాంతాల్లో ఉపయోగిస్తారు.

<u>సౌర స్వేదనం యొక్క పని సూత్రం</u>

సౌర నీటి స్వేదనం యొక్క ప్రాథమిక సూత్రాలు బాష్పీభవనం మరియు సంక్షేపణం (Condensation).



లవణాలు మరియు ఖనిజాలు నీటితో ఆవిరైపోవు. ఇది ప్రకృతిలో వర్షపాతం ప్రక్రియను పోలి ఉంటుంది.

<u>పనిచేయు విధానం:</u>

చాలా సౌరస్వేదనాలలో నల్లటి రంగు బేసిన కలిగి ఉన్న సాంప్రదాయ పాత్రలు నీటిని తీను మరియు పై భాగంలో స్పష్టమైన గాజు లేదా ప్లాస్టిక్‌లో కప్పబడి ఉంటాయి. నలుపు పదార్థం ద్వారా గ్రహించిన సూర్యకాంతి, బాష్ప భవన ప్రక్రియను వేగవంతం చేస్తుంది. బాష్ప భవనం తర్వాత స్పష్టమైన టాపింగ్ ద్వారా చుక్కలు మారంగా పంప బడ్తాయి. చాలా కాలుష్య కారకాలు ఆవిరై పోవు కాబట్టి అవి వెనుకబడి ఉంటాయి. ఒక వ్యక్తికి రోజుకి సరిపడా నీటిని ఉత్పత్తి చేయడానికి 6 చ॥ మీ పరిమాణం కలిగిన చాలా పెట్టె ఉండాలి. ఎక్కువ మొత్తంలో స్వేదజలం ఉత్పత్తి చేయడానికి బహుళ సౌరస్వేదనం వ్యవస్థలు అవసరం.

సౌరస్వేదనం ఉపయోగాలు

సౌర స్వేదన వర్షం, పైపులు లేదా బావి నీరు అసాధ్యమైన సందర్భాలలో, మారు మూల ఇళ్లలో లేదా విద్యుత్తు అంతరాయాల సమయాలలో ఉపయోగించబడతాయి. సౌర స్వేదనం, స్వచ్ఛమైన నీటికి ప్రత్యామ్నాయ వనరును అందిస్తుంది.

- ఇది సాపేక్షంగా చౌక మరియు తక్కువ నిర్వహణ వ్యవస్థ.
- ఇది గృహస్థాయిలో ఉపయోగించబడుతుంది
- కలుషిత ఉప్పు నీటిని ఉపయోగించవచ్చును
- దీని నిర్వహణ సింపుల్ (సులభం)

సౌర స్వేదనం ప్రతికూలతలు

- ప్రాథమిక త్రాగు నీటి వనరుగా అసాధ్యమైనది
- స్వేదనం రేటు సాధారణంగా చాలా నెమ్మదిగా ఉంటుంది.
- ఇది పెద్ద వినియోగ అవసరాలకు తగినది కాదు.
- పర్యావరణ కాలుష్యం
- సౌర శక్తి పగటి పూట మాత్రమే అందుబాటులో ఉంటుంది.

Scanned with OKEN Scanner

సోలార్ గ్రీన్‌హౌస్‌లు – Solar Green Houses:

మొక్కల పెరుగుదల మరియు ఉత్పత్తికి ప్రతికూల వాతావరణ పరిస్థితులలో పంటలు, కూరగాయలు తోటా పువ్వులకు సరైన వాతావరణం అందించే అవసరాలను ~~గ్రీ~~ సోలార్ గ్రీన్‌హౌస్‌లు అంటారు.

ఈ గ్రీన్‌హౌస్‌లు సూర్యుని నుండి కిరణజన్య సంయోగక్రియకు అవసరమైన సూర్యరశ్మిని అందుకుంటాయి. సూర్యుని నుండి వచ్చిన వేడిని అదనపు వేడిని పొందుతాయి.

శీతల మండల దేశాలలో పరిసర ఉష్ణోగ్రత చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి వేడిచేసే గ్రీన్‌హౌస్‌లు లోపలి ఉష్ణోగ్రతను పెంచడానికి రూపొందించబడతాయి మరియు మొక్కలు కిరణజన్య సంయోగక్రియకు అవసరమైన సూర్యరశ్మిని అందుకుంటాయి.

Scanned with OKEN Scanner

② గ్రీన్ హౌస్ డిజైన్

గ్రీన్ హౌస్ ల రూపకల్పనలో అనేక పారామీటర్లను పరిగణించాలి. వాటిలో కొన్ని ముఖ్యమైనవి.

1. ఓరియంటేషన్ మరియు టిల్ట్
2. ఉష్ణ బదిలీ మోడ్లు
3. గ్లాస్ లేదా ప్లాస్టిక్ గ్లేజింగ్ మెటీరియల్స్
4. గ్రీన్ హౌస్‌ల వెడల్పు

1. ఓరియంటేషన్ మరియు టిల్ట్:

అవసరమైన ఉష్ణోగ్రత మరియు కాంతి కోసం. దిశ మరియు వంపు ముఖ్యమైనవి.

Fig 2.64

2. ఉష్ణ బదిలీ యొక్క రీతులు:

గ్రీన్‌హౌస్‌ను సౌర వికిరణం యొక్క ఇన్‌పుట్‌ను గరిష్ఠంగా ఉండేలా రూపొందించాలి దీనికి పెద్ద గ్లేజింగ్ ప్రాంతం అవసరం. గ్లేజింగ్ ప్రాంతాన్ని పెంచడం అంటే గ్రీన్‌హౌస్ నుండి బయటకి ఉష్ణనష్టాన్ని పెంచడం. అవసరమైన సూర్యకాంతి మరియు ఉష్ణోగ్రత గ్లేజింగ్ ప్రాంతం అవసరమైనంత ఉండాలి

Scanned with OKEN Scanner

3. గాజు లేదా ప్లాస్టిక్ గ్రీన్ హౌస్‌లు

- గాజు మరియు ప్లాస్టిక్ గ్రీన్ హౌస్‌లు రెండూ తయారు చేయబడ్డాయి.
- ప్లాస్టిక్ సంబంధించిన గాజు, భారీ పదార్థం, కాబట్టి గాజు నిర్మాణం తయారు చేయబడింది, గ్రీన్ హౌస్‌లు ప్లాస్టిక్‌తో తయారు చేయబడిన గ్రీన్ హౌస్‌ల నుండి భిన్నంగా ఉంటాయి.
- ప్లాస్టిక్ కంటే గాజు గ్రీన్ హౌస్‌లకు ఎక్కువ పొడవైన తరంగ రేడియేషన్‌ను కలిగి ఉంటుంది.
- గ్రీన్ హౌస్‌లో తయారు చేయబడిన గాజు ఉత్తమం.

4. గ్రీన్ హౌస్ వేడి నిల్వ:

గ్రీన్ హౌస్‌లు ఉష్ణోగ్రతను నియంత్రించవచ్చును. మరియు తగిన ఉష్ణశక్తి పరికరాన్ని ఉపయోగించడం ద్వారా శక్తిని ఆదా చేయవచ్చును.

గ్రీన్ హౌస్‌ల ఉపయోగం కోసం ప్రతిపాదించబడిన వివిధ ఉష్ణ నిల్వ పదార్థాలు నీరు, చమురు, రాక్, ఆడోబ్,

రాతిగోడ, నేల మొదలైన ఉష్ణ నిల్వ పదార్థాలు

<u>ఇన్సులేషన్:</u>

సహజంగా గ్రీన్ హౌస్ ల పనితీరు కారణంగా అత్యంత ముఖ్యమైన అంశ యావ చాంటి ఇన్సులేషన్.

- గోడ మరియు నేల ఇన్సులేషన్
- బాహ్య ఇన్సులేషన్

<u>వెంటిలేషన్</u>

ఉష్ణోగ్రతలు చల్లగా ఉన్నప్పుడు వేడిని సేకరించేందుకు ~~కూ~~ రూపొందించిన భవనం కూడా ఉష్ణోగ్రతలు వెచ్చగా ఉన్నప్పుడు వేడిని ప్రసారం చేయగలవు.

మెకానికల్ వెంటిలేషన్ ఒక ఎగ్జాస్ట్ ఫ్యానుని ఉపయోగించి గ్రీన్ హౌస్ యొక్క ఒక చివర గాలిని బయటకు పంపుతుంది. అయితే బయటి గాలి మోటరైజ్డ్ ఇన్ లెట్ ద్వారా మరొక చివరలోకి ప్రవేశిస్తుంది. గ్రీన్ హౌస్ లోకి ~~లోకి ప్రవేశించే మొత్తం గాలి పరిమాణాన్ని~~ నిమిషంలో ప్రవేశించే మొత్తం గాలి పరిమాణాన్ని మార్పు చేయడానికి ఎగ్జాస్ట్ ఫ్యానేల పరిమాణం వేరుగా ఉండాలి.

Scanned with OKEN Scanner

Physics

Cluster – Energy Storage Devices

(శక్తి నిల్వ సాధనాలు)

B. Sc. VI – Semester

Study Material

(As per the syllabus of Adikavi Nannaya University, Rajamahendravaram)

Prepared by

P.S. Brahmachary M.Sc., M.Phil.

Lecturer in Physics

D.R.G. Government Degree College

Tadepalligudem

West Godavari

Chapter - I

శక్తిని నిల్వ చేయుట

ఉపోద్ఘాతము

- వాడకం జరుగుతున్న శక్తి కంటే ఉత్పత్తి అవుతున్న శక్తి ఎక్కువగా ఉన్నట్లయితే ఆశక్తిని వేరే కాలంలో ఉపయోగించుకోడానికి శక్తిని నిల్వ చేయవలసిన అవసరం ఉన్నది.
- శక్తి వాడకం అవసరం ఉన్న చోటికి శక్తిని సరఫరా చేయడాన్నిశక్తి వితరణ అని అంటారు. ఒకసారి ఉత్పత్తి అయిన శక్తిని వేరే కాలంలో అదే చోట వాడుకోడానికి చేసే ఏర్పాటును శక్తి నిల్వ అని అంటారు.
- బొగ్గు, చమురు, వాయువుల వంటి ప్రాథమిక ఇంధనాలను నిలువ చేయడం కూడా ఒకరకంగా శక్తిని నిల్వ చేసినట్లే. కానీ గౌణ లేదా సెకండరీ శక్తిని నిల్వ చేయడాన్ని సాధారణంగా శక్తి నిల్వ అని అంటారు.

శక్తి నిల్వ యొక్క అవసరం

సౌరశక్తి, వాయు శక్తి వంటి, మధ్యమధ్య విడివిడిగా వచ్చే శక్తులు లేదా కాలంతోపాటు మార్పుచెందే శక్తులను సంపూర్ణంగా ఉపయోగించుకోవడానికి శక్తిని నిల్వ చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

కొన్ని సందర్భాలలో విద్యుచ్ఛక్తి వంటి శక్తులు భూమి మీద దూర ప్రదేశాలలోగానీ లేదా సముద్ర ఉపరితలంపై గానీ ఉత్పత్తి కావచ్చు. ఈ శక్తిని దూరప్రాంతంలో ఉన్న శక్తి వినియోగ యంత్రాలకు చేర్చడానికి శక్తిని నిల్వ చేయడం గానీ లేదా ఆ ప్రాంతము నుండి ఈ ప్రాంతానికి బదిలీ చేయడం గానీ చేయాలి.

ఈ రోజులలో అభివృద్ధి చెందుతున్న, విద్యుత్ తో నడిచే యంత్రాలకు కూడా శక్తిని నిల్వ చేసుకునే ఏర్పాటు అవసరం ఉన్నది. ఈ నిల్వ చేసుకున్న శక్తి వాహనం తోపాటు రవాణా చేయబడుతుంది.

ఈ శక్తి నిల్వ అనేది లోడ్ లెవలింగ్ కు ఉపయోగపడుతుంది. అంతేకాకుండా దీనివల్ల తక్కువ ఖర్చుతో శక్తి ఉత్పత్తి జరుగుతుంది.

ఎక్కువ స్థాయిలో శక్తి కావాలంటే ఎక్కువ శక్తి గల ప్లాంటులు నిరంతరం పనిచేస్తూ ఉండాలి. తక్కువ వాడకం గల కాలంలో ఉత్పత్తి అయిన అదనపు శక్తినినిల్వచేసి ఎక్కువ శక్తి అవసరం ఉన్న కాలంలో ఉపయోగిస్తారు

వీటన్నిటితోపాటు శక్తి నిల్వ అనేది, స్థిరమైన, ఎక్కువ దక్షత కలిగిన, నాణ్యత గల విద్యుత్తును సరఫరా చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది.

శక్తిని నిల్వ చేసే వివిధ పద్ధతులు

శక్తిని వివిధ రూపాలలో నిల్వ చేయవచ్చు. నిల్వ చేసే శక్తి రూపాన్ని బట్టి వీటిని వివిధ వర్గాలుగా విభజించారు. వీటిలో కొన్ని శక్తి నిల్వ పద్ధతులు క్రింద ఇవ్వబడ్డాయి.

1. యాంత్రిక శక్తి నిల్వ
   a. పంపింగ్ నిల్వ
   b. సంపీడ్యత చెందిన గాలి నిల్వ
   c. గతి పాలక చక్రము
2. విద్యుత్ రసాయన శక్తి నిల్వ (సెకండరీ బ్యాటరీ నిల్వ)
3. విద్యుద్విశ్లేష్య హైడ్రోజన్ నిల్వ
4. ఉత్క్రమణీయ రసాయన చర్య శక్తి నిల్వ

P.S. BRAHMACHARY

5. విద్యుదయస్కాంత శక్తి నిల్వ
6. స్థిర విద్యుత్ శక్తి నిల్వ
7. ఉష్ణ శక్తి నిల్వ
    a. గోచరమైన ఉష్ణ నిల్వ
    b. గుప్తోష్ణపు నిల్వ
8. జీవశాస్త్ర సంబంధమైన నిల్వ

గతి పాలక చక్రము

- ఉత్పత్తి అయిన శక్తి లో ఉన్న హెచ్చుతగ్గులను చదును చేయడానికి ఉత్క్రమణీయ యంత్రాలలో గతి పాలక చక్రాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు.
- అదనపు శక్తిని నిల్వ చేయడానికి కూడా ఇదే రకమైన సూత్రాన్ని ఉపయోగిస్తారు. దీనికోసం ప్రత్యేకంగా ఒక గతి పాలక చక్రాన్ని తయారు చేశారు. దీనిని సూపర్ గతి పాలక చక్రము అని అంటారు.
- శక్తి వినియోగం తక్కువగా ఉన్న కాలంలో విద్యుత్ మోటారు తో గతి పాలక చక్రాన్ని త్రిప్పి, శక్తిని, గతిజ శక్తి రూపంలో నిల్వ చేస్తారు.
- ఈ గతి పాలక చక్రాన్ని ఒక విద్యుత్ జనకానికి సం ధానం చేస్తారు. అవసరం అయినప్పుడు ఈ విద్యుత్ జనకం మరల విద్యుత్ శక్తిని పునరుత్పత్తి చేస్తుంది.
- గతి పాలక చక్రము, విద్యుత్ జనకం సంధానం చేయబడిన యంత్రము రెండు విధాలుగా ఉపయోగపడుతుంది. ఇది ఎక్కువ విద్యుత్తు ఉత్పత్తి అయిన కాలంలో విద్యుత్ శక్తిని, యాంత్రిక శక్తి రూపంలో నిల్వ చేసి,, విద్యుత్తు వినియోగం ఎక్కువగా ఉన్న కాలంలో యాంత్రిక శక్తిని విద్యుత్ శక్తి లోకి మార్చి సరఫరా చేస్తుంది.

గతి పాలక చక్రము యొక్క ఘర్షణ నష్టాలను బట్టి, విద్యుత్ శక్తి పునరుత్పత్తి దక్షత 90 శాతం కంటే ఎక్కువగానే ఉంటుంది..

చక్రము యొక్క భ్రమణ గతిజశక్తి $E = \frac{1}{2} I\omega^2$

ఇక్కడ I = **అక్షము దృష్ట్యా** చక్రము యొక్క జడత్వ భ్రామకం

ω = కోణీయ వేగం

కానీ జడత్వ భ్రామకం $I = \frac{1}{2} ma^2$

ఇక్కడ m = ద్రవ్యరాశి a = వ్యాసార్ధము

శక్తి సాంద్రత $W_m = \frac{E}{m} = \frac{1}{4} a^2\omega^2$

గతిపాలక చక్రానికి శక్తిని అందజేసినప్పుడు దాని యొక్క వడి పెరుగుతుంది. అదేవిధంగా చక్రమునుండి శక్తిని తీసుకున్నట్లయితే దాని యొక్క వడి తగ్గుతుంది.

గతి పాలక చక్రములో శక్తి నిల్వ ఉండాలంటే చక్రము, అధిక వడి తో తిరుగుతూ ఉండాలి. కానీ దాని కోణీయ వేగం (ω) పరిమితంగా ఉంటుంది. ఇది తయారుచేయబడిన పదార్థము యొక్క స్వభావము పై ఆధారపడి ఉంటుంది.

ఏకరీతి సాంద్రత ρ కలిగిన ఒక చక్రమును తీసుకున్నట్లయితే దాని యొక్క గరిష్ట ప్రతి బలము

$$\sigma_{max} = \rho a^2\omega^2$$

సాధారణంగా ఒక నిర్దిష్ట ఆకారానికి

$$W_m = \frac{1}{4} K a^2\omega^2$$

మరియు $W_{m,max} = \frac{K\,\sigma_{max}}{4\rho}$ ఇచ్చట K అనునది ఒక స్థిరాంకం = 1

P.S. BRAHMACHARY

- ✓ సాంప్రదాయక లోహాలయిన స్టీలు వంటి పదార్ధాలకు తక్కువ శక్తి సాంద్రత ఉంటుంది. ఎక్కువ శక్తి సాంద్రత కావాలంటే తక్కువ భారం గల ఫైబరు వంటి పదార్ధాలను ఉపయోగిస్తారు. ఫైబర్ వంటి పదార్ధాలకు ఎక్కువ శక్తి, తక్కువ సాంద్రత ఉంటాయి.
- ✓ ఈ పదార్ధాలను ఉపయోగిస్తూ గతి పాలక చక్రాలను సాంప్రదాయక ఆకారాలలో కాకుండా తయారుచేస్తారు. బలమైన బొబ్బర్లతో తయారుచేయబడిన ఈ చక్రాలను గరిష్ట ప్రతిఫలము కలిగి ఉండే దిశలో బిగిస్తారు ఇటువంటి వ్యవస్థలు ఎక్కువ విలువ గలిగిన శక్తి సాంద్రత కలిగి ఉంటాయి.

హైడ్రోజన్ నిల్వ

- ❖ శక్తిని నిల్వ చేయడం గానీ లేదా ప్రసారం చేయడం గానీ హైడ్రోజన్ రూపంలో చేయవచ్చు. ఇది గౌణ ఇంధనం గా పనిచేస్తుంది.
- ❖ దీనికి ఇచ్చే నివేశ శక్తి విద్యుచ్ఛక్తి. ఈ శక్తి నీటిని విద్యుత్ రసాయన చర్య ద్వారా హైడ్రోజన్ గాను మరియు ఆక్సిజన్ గాను విభజిస్తుంది.
